# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 27-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 214 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## సీనియర్ జర్నలిస్ట్ ఆదినారాయణ మృతి

- సంతాపం తెలిపిని ఇరు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు

హైదరాబాద్,సెప్టెంబర్26(నిజం చెపుతాంసీనియర్ జర్నలిస్ట్,ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారా యణ మృతి చెందారు. గురువారం ఉదయం అపార్టుమెంట్‌పై వాకింగ్ చేస్తుండగా ఆదినారాయణ ప్రమాదవశాత్తు జారిపడ్డారు. దీంతో కుటుంబసభ్యులు ఆయన్ను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందారు.

## 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు

హైదరాబాద్,సెప్టెంబర్26(( నిజం చెపుతాం

మరో 30 రోజుల్లో ప్రజలకు డిజిటల్ హెల్త్‌కార్డులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య, ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది.

# అధికారుల తప్పిదానికి సాక్ష్యం కాళేశ్వరం

- నాణ్యత విషయంలో రాజీపడరాదు
- 700 మంది ఎఇఇలకు నియామక పత్రాలు
- ఐదేళ్లకే కుప్పకూలడంతో కోట్లు వృధా
- గత ప్రభుత్వ నిర్వాకంపై సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్,సెప్టెంబర్26(( నిజం చెపుతాం

అధికారులు జీవితంలో ఎలాంటి తప్పు చేయకూడదో దానికి ఉదాహరణ కాళేశ్వరం ప్రాజెక్టు అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ నీటి పారుదల శాఖలో కొత్తగా ఎంపికైన 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లకు సీఎం చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఉన్న జలసౌధలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పైఅధికారులు చెప్పారని నాణ్యత, నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని అన్నారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవు. నాణ్యతగా లేకుంటే.. నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావు. దశాబ్దాల క్రితం నిర్మించిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు లక్షల ఎకరాలకు నీళ్లు, విద్యుత్ ఇస్తున్నాయి. కానీ, ఐదేళ్ల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అప్పుడే కూలిపోయింది. నిర్మాణం పూర్తి కాకముందే కూలిపోయిన కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా అధ్యయనం చేయాలి. ఈ ప్రాజెక్టును గత పాలకులు ప్రపంచ అద్భుతంగా వర్ణించారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులుగా చేయాలి? క్షేత్రస్థాయిలో ఇంజినీర్లు సమర్థంగా పనిచేసి ఉంటే.. ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. నిర్మాణ సామగ్రి నాణ్యతగా లేదని ఇంజినీర్లు వెనక్కి పంపి ఉంటే



ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదు. ఒక దేశం గొప్పతనాన్ని చెప్పేది ఆ దేశంలోని నిర్మాణాలు, కట్టడాలే అని సీఎం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో నీళ్ల కీలకమైన అంశమని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. నీళ్లు మన జీవన విధానంలో ఓ భాగమని.. వ్యవసాయం, నీళ్లు తెలంగాణ ప్రజల భావోద్వేగమని అన్నారు. ఏఈఈలకు ఇది ఉద్యోగం కాదు.. భావోద్వేగమని వ్యాఖ్యానించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగితే మంచి అవగాహన వస్తోందని.. క్షేత్ర స్థాయిలో తిరిగి నిర్ణయాలు తీసుకుంటే తప్పులు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని సూచించారు. నాణ్యత లోపిస్తే ప్రాజెక్టులు దీర్ఘకాలం నిలబడవని.. నాణ్యత లేకుంటే నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఈ రోజు వరకు నిలబడ్డాయని అన్నారు.. ఐదేళ్ల ముందు మన కండ్లముందే కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ మాత్రం కూలిపోయిందని బీఆర్ఎస్‌పై ÷ర్ అయ్యారు. బీఆర్ఎస్ నేతలు గొప్పలు చెప్పిన మ్యాన్ మేడ్ వండర్ ప్రాజెక్ట్ కూలిపోయిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం ఎందుకు పెరిగిందని ప్రశ్నించారు. తప్పులు చేయకుండా ఉండేందుకు కొత్తగా ఎన్నికైన వాళ్లకు కాళేశ్వరం ఓ ప్రయోగశాలగా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో చర్యలు తీసుకుంటే అసలు ఇరిగేషన్

డిపార్ట్ మెంటే ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు సాగునీటిపై ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు.



# కులగణనపై ఎవరికీ అనుమానాలు వద్దు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటుంది
- చాకలి ఐలమ్మ జయంతి సభలో మంత్రి పొన్నం

హైదరాబాద్,సెప్టెంబర్26( నిజం చెపుతాం

:కులగణనపై ఎలాంటి అనుమానాలు వద్దని, కాంగ్రెస్ పార్టీ ఎవరికీ అన్యాయం చేయదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని, బీసీ కమిషన్ గడువు ముగిసిన వారం రోజుల్లోపే కొత్త కమిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. కులగణన పూర్తి చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు. ఉద్యమాల నుంచి వచ్చిన బిడ్డగా తాను బీసీలకు అన్యాయం జరగనివ్వనని అన్నారు. కొందరు కోఠీ మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పాలన శవాల మీద పేలాలు ఏరుకున్నట్టుగా జరిగిందన్నారు. పదేండ్ల పాలన మేడి పండు చందంగా ఉందన్నారు. ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే అందరూ ముందుకు సాగాలని, బంగారు తెలంగాణ సాధన దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది కానీ నిధులు ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మన చరిత్ర బయటికి వచ్చిందని అన్నారు. తాను ఒక సారి ఐలమ్మను చూసినట్టు చెప్పారు. మహిళా వర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడమంటే మన ఆత్మగౌరవాన్ని గుర్తించడమని అన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ.. బీసీ కమిషన్ తరపున సమగ్రంగా కులాల సమాచారం సేకరించబోతున్నామని అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఐలమ్మ మనుమరాలు శ్వేత మాట్లాడుతూ.. వీరనారి ఐలమ్మది పోరాటాల చరిత్ర అన్నారు. దొరతనానికి ధిక్కార స్వరం వినిపించిన బడుగుల గొంతుక అని అభివర్ణించారు.

# దేశీయంగా మూడు సూపర్ కంప్యూటర్ల అభివృద్ధి

## పరమ్ రుద్ర కంప్యూటర్లను ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్26(( నిజం చెపుతాం

: దేశీయంగా అభివృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక,



కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

# 4నుంచి శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు

## భారీగా ఏర్పాట్లు చేసిన టిటిడి అధికారులు

తిరుమల,సెప్టెంబర్26(( నిజం చెపుతాం

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుడు కొలువైన నేల తిరుమలలో బ్రహ్మోత్సవాల షెడ్యూల్ విడుదల అయింది. టీటీడీ గురువారం ఈ షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి టీటీడీ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తుంది. అక్టోబర్ 4న ధ్వజారోహణం, అక్టోబర్ 8న గరుడసేవ, అక్టోబర్ 9న స్వర్ణరథం, 11న రథోత్సవం, అక్టోబర్ 12న చక్రస్నానం నిర్వహించనున్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటలకు వాహనసేవలు ప్రారంభమవుతాయి. రోజూ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.బ్రహ్మోత్సవాలను



పురస్కరించుకుని కొండపైకి వచ్చే వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. అక్టోబర్ 7 రాత్రి 11 గంటల నుంచి అక్టోబర్ 8 అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం విధిస్తారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ.. ప్రత్యేక దర్శనాలు, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది.

# రిజర్వేషన్ల రద్దు బిజెపి లక్ష్యం

## మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్య

న్యూఢిల్లీ,సెప్టెంబర్26( నిజం చెపుతాం

రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసేందుకు కాషాయ పార్టీ వెనకాడదని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిందంబరం వ్యాఖ్యానించారు. ఎప్పటికైనా బిజెపి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, కేంద్రంలో భాజపా సర్కార్‌పై .చిందంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ప్రమాదంలో



ఉందని.. భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై అడిగిన ప్రశ్నకు చిదంబరం స్పందించారు. రాజ్యాంగాన్ని భాజపా కచ్చితంగా సవరిస్తుంది. అందుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించారు. డిజిటల్ లావాదేవీలు భారత్ సాధించిన పురోగతిని ఉద్దేశిస్తూ మోదీ సర్కార్‌ను చిదంబరం అభినందించారు. నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయి. ఇది అభినందించదగిన విషయం.

# ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం

- ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ దందాకు పాల్పడతే సహించం
- రైతుల నుంచి సేకరించిన భూములు తిరిగి ఇచ్చేయండి
- అతిగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తప్పవు
- మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక

రాజన్న సిరిసిల్ల,సెప్టెంబర్26 (నిజం చెపుతాం

హైదరాబాద్ ఫార్మా సిటీ రద్దు వెనుక వేల కోట్ల కుంభకోణం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది పక్కా రియల్ ఎస్టేట్ దందా అని కేటీఆర్ ఆరోపించారు. ఫ్యూటచర్ సిటీ పేరుతో రియల్ దందాకు సిఎం రేవంత్ తెరలేపారని అన్నారు. ఫార్మా సిటీని రద్దు చేస్తేఆ భూములను తిరిగి రెతులకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. రాజన్న



సిరిసిల్లలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా సిటీని రద్దు చేస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా ఎన్నికలకు ముందు చెప్పింది. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతో పాటు ఇతర వేదికల ద్వారా రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. చాలా మంది నాయకులు స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. ఫార్మా సిటీ రద్దు అని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటనలు చేశారు. అయితే ఫార్మా సిటీ ఉన్నదా..? పోయిందా..? అని కొందరు రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ఫార్మా సిటీ రద్దు కాలేదు.. అట్లనే ఉందని నిన్న హైకోర్టులో పిటిషన్ వేసింది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక్కటే సూటిగా అడుగుతున్నా.. సీఎం ఎక్కడ మాట్లాడినా ఉన్న సిటీ గురించి మాట్లాడడం లేదు. ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ అని మాట్లాడుతున్నాడు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పు చేతనైతే.. నీ భాషలో చెప్పాలంటే మొగోడివి అయితే చెప్పు.. నీవు చెప్పే ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ కోసం ఒక్క ఎకరమైనా భూసేకరణ చట్టం కింద సేకరించావా..? మీరు ఒక్క ఎకరం భూమి సేకరించ కపోతే, మేం గతంలో ప్రతిపాదించిన ఫార్మా సిటీ భూమే అయితే దాన్ని ఇతర అవసరాలకు ఎలా మళ్లిస్తావు..? చివరకు న్యాయమూర్తులను కూడా తప్పుదోవ పట్టిస్తున్నావు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అని కేటీఆర్ తెలిపారు. నువ్వు గతంలో చెప్పిన మాట ప్రకారం.. ఫార్మా సిటీని రద్దు చేసిన మాట నిజమే అయితే.. ఆ భూములను రైతులకు తిరిగిచ్చే పని చేయ్. అలా కాకుండా ఫోర్త్ సిటీ కడుతా.. ఫిఫ్త్ సిటీ కడుతా.. మా ఫోర్ బ్రదర్స్‌కు రియల్ ఎస్టేట్ దందాకు వాడుతా అంటే రైతులు ఊరుకోరు.

## యు ఎస్ ఎఫ్ డి ఏ తనిఖీని జీరో అబ్జర్వేషన్ తో విజయవంతంగా క్లియర్ చేసిన బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్

చౌటుప్పల్,సెప్టెంబర్ 24(నిజం చెపుతాం):

బోటానిక్ హెల్త్ కేర్ (యూఎస్ ఎఫ్ డి ఎ) తనిఖీని జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినట్లు కంపెనీ సీఈవో డాక్టర్ ఎస్.విజయ కుమార్ తెలిపారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ తాళ్ళసింగారం లో ఉన్న బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో (యూఎస్ ఎఫ్ డి ఎ)అధికారులు తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ జీరో అబ్జర్వేషన్లతో విజయవంతంగా క్లియర్ చేసినందుకు పరిశ్రమను అధికారులు మెచ్చుకున్నారు.ఈ సందర్భంగా కంపెనీ సీఈవో డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ..షార్ట్ నోటీసుతో కంపెనీ ఎదుర్కొన్న తొలి (యు ఎస్ ఎఫ్ డి ఎ) ఆడిట్ ఇదని తెలిపారు.అత్యున్నత ప్రమాణాలు, నిబంధనలకు లోబడి ఉండాలనే మా నిబద్ధతకు ఇది నైతిక విజయాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు.ఈ అద్భుతమైన మైలురాయిని సాధించినందుకు పరిశ్రమ బృందాన్ని,పరిశ్రమ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎస్ఆర్ శాస్త్రి అభినందించారు. బొటానిక్ హెల్త్ కేర్,ఔషధ మూలికలు మరియు సుగంధ ద్రవ్యాలతో సహా ఆర్గానిక్ బొటానికల్స్ నుండి పొందిన అధిక-నాణ్యత సారాలను తయారు చేయడం మా యొక్క పరిశ్రమ ముఖ్య ఉద్దేశం అని తెలియజేశారు.ఈ పదార్థాలు ప్రముఖ ఆరోగ్య ఉత్పత్తులు, సహజ ఆహార రంగులు,ఆయుర్వేద బొటానికల్ ఎక్స్ ట్రాక్టులు మరియు సౌందర్య సాధనాలలో ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడుతుండడం మా యొక్క పరిశ్రమకు గర్వకారణమని తెలియజేశారు. మునుముందు బొటానిక్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ మా యొక్క పరిశ్రమ ద్వారా మంచి విజయాలను సాధిస్తామని ఆరోగ్య ఉత్పత్తులను పెంపొందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ జి.కిన్ని,డాక్టర్ సాజీ వాసుదేవన్,ఎన్ కృష్ణమూర్తి,ఏ.శ్రీరామ రెడ్డి,సెంథిల్ కుమార్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి లడ్డు తయారీలో అవక తవకలు చేసిన వారిని వెంటనే శిక్షించాలి



బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ,సెప్టెంబర్26, (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ తయారీ విధానంలో నాణ్యత ప్రమాణాలు,పవిత్రతకు భంగం కలిగించిన వారిని వెంటనే శిక్షించాలి బిజెపి నారాయణపురం మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్న హిందూ భక్తులు అందరి ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడు.ఆ వేంకటేశ్వరుని యొక్క లడ్డూ ని ఎంతో పవిత్రంగా భావిస్తారు.ఆ లడ్డు తయారీ విధానంలో నాణ్యత ప్రమాణాలు తుంగలో తొక్కి అవక తవకాలు చేసిన వారిని తీవ్రంగా శిక్షించాలని రాజు గౌడ్ పత్రికా ముఖంగా తెలియజేశారు. పార్టీ కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు.

## భావి తరాలకు ఆదర్శం వీరనారి ఐలమ్మ



తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా నామకరణం చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 26,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రము తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు,శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం అధ్యక్షులు ఉప్పల వెంకటేష్,అధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన వీరనారి ఐలమ్మ 129వ,జయంతి సందర్భంగా తల్లి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్ఐ,జగన్,రిటైర్డ్ ప్రిన్సిపాల్ చిలక రాజు,లక్ష్మయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై పోరాడిన ధీశాలి పెత్తందారీ గుండెల్లో గుబులు పుట్టించిన వీరనారి ఐలమ్మ.ఆమె పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాంది పలికింది.ఎందరికో ప్రేరణగా స్ఫూర్తిగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనలా ఎగిసిపడేలా చేసింది.నీ బాంచన్ కాలు మొక్కుతా అనే బలహీనుల చేత బందూకులు పట్టించిన తల్లి ఐలమ్మ అని అన్నారు.కార్యక్రమంలోరజక సంఘ జిల్లా నాయకులు ఉప్పల ఆంజనేయులు,తెలంగాణ రజక రిజర్వేషన్ సమితిరాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల నాగరాజు,ఏపూరి వెంకటేష్,గ్రామ కార్యదర్శి పగిళ్ల శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,వివేకానంద మాజీ అధ్యక్షులు రసాల యాదయ్య,కాంగ్రెస్ నాయకులు రహీం షరీఫ్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరన్తోతు రమేష్ నాయక్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం,ఆంధ్రప్రభ రిపోర్టర్ కొండ శ్రీకాంత్,శివాజీ,అందె యాదయ్య,చిలివేరు బుగ్గ రాములు,గోల్లూరి యాదగిరి,పాశం కృష్ణ,ఏర్పుల సుదర్శన్,పాలకూర సతీష్,చంద్రకాంత్, రేవనపల్లి గోపాల్,బద్దుల యాదగిరి,తదితరులు,పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణ పురం,సెప్టెంబర్ 26,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో జిల్లా పరిషత్ నిధులతో13 పదమూడు లక్షల రూపాయలతో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ,నిర్మాణ పనులను మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ షబ్బీర్,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ వెల్లంకి చంద్రయ్య గౌడ్,గుజ్జ సింగిల్ విండో డైరెక్టర్ పగిళ్ల యాదయ్య,మాజీ సర్పంచ్ సతీష్ కుమార్,వేముల శంకర్ రెడ్డి,చిలకరాజు రాజు,సుక్క స్వామి,కట్టెల రమ్య బాలకృష్ణ,చెర్ల మహేష్, చెరుకు నరేష్,భాజా అంజయ్య,గుండె రాజేష్, చిలక రాజు విజయ్,గాదరి శంకరయ్య,వరికుప్పల యాదయ్య,బోల్లమల్ల సత్యనారాయణ,ఎస్.కె చిన్న బాబా,కరాబర్ ఈశ్వర్,వెల్లంకి సాయి,వడ్డేపల్లి రాజు,కొలను మల్లేష్,లింగస్వామి, తదితరులు,పాల్గొన్నారు.

## ఆలేరు ఎంఈఓ గా భాద్యతలు చేపట్టిన ఎర్ర లక్ష్మి



ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల విద్యా అధికారి గా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎర్ర లక్ష్మి ఆలేరు మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.తాను గతంలోనూ ఆలేరు మండల నోడల్ అధికారిగా విధులు నిర్వర్తించారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.



తిరుమలగిరి (సాగర్ )సెప్టెంబర్ 26 (నిజం న్యూస్)

తిరుమలగిరి సాగర్ మండల ఎమ్మార్వో ఆఫీస్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు మండల ఎమ్మార్వో స్టాఫ్ మొత్తం పాల్గొన్నారు

## ఘనంగా చాకలి 129వ జయంతి వేడుకలు





నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంత్ జండగే,ప్రజా సంఘాల నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 26(నిజం చెపుతాం)

తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా సంఘాల నాయకులు, జిల్లా రజక సంఘాల నాయకులు,ప్రభుత్వ అధికారులు హాజరు కావడం జరిగింది. ముందుగా జిల్లా కలెక్టర్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక నివాళులు అర్పించారు.అనంతరం ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ...తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,చాకలి ఐలమ్మ సాయుధ పోరాటాన్ని ఏనాటికి మరువలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా మణులు అందరూ కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని, ప్రభుత్వం ఆనాటి ఆమె పోరాటాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయానికి ఆమె పేరుని పెట్టాలని నిర్ణయించి ప్రస్తుతం ఆమె పేరు పెట్టి ప్రకటించడం చాలా సంతోషకరమని తెలిపారు. వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు,పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జయంతి వేడుకలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శోభారాణి,జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు,ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు,జిల్లా రజక సంఘాల నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ129వ జయంతి



మునుగోడు సెప్టెంబర్ 26 (నిజం న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు దీరవనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యదర్శి నెలికంటి సత్యం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తి ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మిర్యాలగూడ సెప్టెంబర్ 26(నిజం న్యూస్). తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఘనంగా వేడుకలు జరిగాయి. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్లు, జమీందార్లను ఎదిరించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రజలను పోరాట బాటలో కొనసాగించాలన్న" అని అన్నారు.వేముల వీరేశం మాట్లాడుతూ, "నిజాం పాలనలో రజాకార్లు, దొరలు పేద ప్రజలను తీవ్రంగా వేధించగా, చాకలి ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపి వీరనారి అనిపించుకుంది" అని గుర్తుచేశారు.డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం, ఆమె మనవరాలు శ్వేతను రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం జరిగినందున, ఆమె స్ఫూర్తితో ప్రజా పాలన కొనసాగిస్తామని" అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు %దీూ=% బ్రదర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు: బిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ సెప్టెంబర్ 26 (నిజం న్యూస్)

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సభ స్థానిక సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడారు.మల్లేష్ మాట్లాడుతూ, "తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చిట్యాల ఐలమ్మ తన భూమిని కాపాడుకోవడానికి కమ్యూనిస్టు పార్టీ అండతో ఎర్ర జెండా చేతబట్టి ముందుకెళ్లింది. పాలకుర్తి గ్రామంలో చుట్టుపక్కల ప్రజలను చైతన్యపరిచి నైజాం అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని పోరాటంలో ముందుండిన వీరనారి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకం," అని పేర్కొన్నారు.అంతేకాకుండా, "ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక, సామాజిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే నిజమైన ఘన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా విశ్రాంతి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన రహీం షరీఫ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 26(నిజం చెపుతాం):నిజాం పాలనకు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఒక అసమాన్య ధైర్యవంతురాలు అయిన చాకలి ఐలమ్మ,చిట్యాల ఐలమ్మ,పేరు తెలంగాణలో తెలియని మనుషులు ఉండరు. ఆమె పోరాటపటిమ, తెగువ యావత్ దేశానికి స్ఫూర్తిదాయకం.ఆమె భూమి కోసం,దొరల పెత్తనాన్ని ధిక్కరించి,అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత 129వ, జయంతి సందర్భంగా సంస్థాన్ నారాయణపూరం మండలం కేంద్రానికి చెందిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎండీ రహీం షరీఫ్,ఆధ్వర్యంలో నారాయణపురంలో ప్రధానోపాధ్యయులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తర్వాత కూడా విద్యార్థులకు తనకు సమయం దొరికినప్పుడల్లా పాటశాల కి వెళ్లి విద్యా బోధనలు చెపుతున్న బాలాగోని యాదయ్య దంపతులకు మరియు కుర్మ కొత్తగూడెం గ్రామానికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయుడు రాచకొండ చంద్రయ్య దంపతులకు శాలువలు కప్పి తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాదం అందచేసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,జనగాం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గడ్డం యాదగిరి,భువనగిరి ఫెరోజ్ భాయ్,అఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంఘం ఆధ్వర్యంలోచాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 26 (నిజం న్యూస్)

మిర్యాలగూడ సెప్టెంబర్ 26: చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘం విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మను స్మరించుకోవడానికి మిర్యాలగూడ రజక సంఘం సభ్యులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం

కార్యక్రమంలో మారం శ్రీనివాస్ మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ తెలంగాణ గడ్డ మీద రజక కులంలో జన్మించి అన్యాయంపై తిరగబడిన వీరనారి. నైజాం శాసనానికి ఎదురు నిలిచి, భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటానికి పురుడు పోసిన ధైర్యవంతురాలు. భూమి కోసం, జీవన హక్కుల కోసం చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమైనది," అన్నారు.

స్వేచ్ఛ కోసం సాయుధ పోరాటం..స్వతంత్ర పోరాట సమయంలో చాకలి ఐలమ్మ అన్యాయాలను ఎదుర్కొని, సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన ప్రత్యేకతలను మారం శ్రీనివాస్ స్పష్టంచేశారు. "చాకలి ఐలమ్మ నైజాం ప్రభుత్వం అమలు చేసిన దోపిడీ పాలనను ఎదిరించడమే కాకుండా, దొరల అధికారాన్ని కూలగొట్టే సాహసానికి మొగ్గుచూపిన స్ఫూర్తిదాయకమైన మహిళ. ఆమె ధైర్యం, పట్టుదల నేటి తరానికి మార్గదర్శకం" అని వివరించారు.

వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు

కార్యక్రమంలో పూసపాటి రమేష్, గంగపుత్ర సైదులు, డాక్టర్ రాజు, జయరాజ్, సత్యం, వస్కుల మట్టయ్య, నల్లగంతుల నాగభూషణం, బాసనిగిరి, దుర్గయ్య, ఎల్లయ్య, పూసపాటి పరమేష్ సురేష్, ఈశ్వర చారి వంటి బీసీ జేఏసీ నాయకులు, వివిధ కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు. వీరంతా ఐలమ్మకు పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆమె ధైర్యం, పట్టుదల మరువలేనివి అని నాయకులు పేర్కొన్నారు. ఈ జయంతి వేడుకలు నేటి మహిళలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.

## భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడలో సభ్యత్వ నమోదు: 8, 9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం



మిర్యాలగూడ, సెప్టెంబర్ 26(నిజం న్యూస్).

భారతీయ జనతా పార్టీ మిర్యాలగూడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు 8వ వార్డు, 9వ వార్డులో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాతినేని శ్రీనివాస్ నేతృత్వంలో బీజేపీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ప్రధానంగా బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, సీతారాం రెడ్డి, పట్టణ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాశరాజు శివ, పెద్ద పోయిన వెంకటరమణ, యువర్ మోర్చా పట్టణ అధ్యక్షుడు శంకర్, కంచు కొమ్ముల వేణు, అయిల శ్రీనివాసు గౌడ్, సాయి సుంకరి, రామకృష్ణ, రమేష్ గౌడ్ అక్కి, రమేష్ గౌడ్ చిత్రియాల, నాగరాజు గౌడ్, విజయ్, యాదగిరి, కిరణ్, అజయ్ చిత్రియల, తదితరులు పాల్గొన్నారు.సభ్యత్వ నమోదు ప్రాధాన్యతను జనాలకు చేరువ చేసే లక్ష్యంతో, కార్యకర్తలు ఇంటింటికీ చేరుకుని ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డుల వారీగా నిర్వహించిన ఈ కార్యక్రమం పార్టీకి పటిష్టమైన మద్దతుని అందించనుందని నాయకులు విశ్వసిస్తున్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ కు నివాళు లర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట,సెప్టెంబర్26(నిజంచెపుతాం)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ గారి జయంతి సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డితో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వీరనారి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.గడీలపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలుస్తారని బీర్ల ఐలయ్య స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్, ఎమ్మెల్సీలు బసవరాజు సారయ్య,కోదండరామ్,దయానంద్,అసెంబ్లీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో తెలంగాణ వీరనారి ధీర వనిత చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ కోటి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ నిర్ణయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి మరియు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎగ్గిడి శ్రీశైలం,ఎమ్మెస్ విజయ్ కుమార్,సముద్రాల సత్యం,కందగట్ల నరేందర్ ,పాము అనిత,ముదిగొండ శ్రీకాంత్,పోరాల్ల సతీష్,వల్లపు ఉప్పలయ్య,ఎగ్గిడి అబ్బులు,అంగిడి ఆంజనేయులు,ఆలేటి అనిల్,జట్ట సిద్దులు, ఆలేటి పాండు,జూకంటి సంపత్,శాగంటి కృష్ణ,కలకుంట్ల లోకేష్, కొన్నె మల్లేష్,మెరుగు శ్రీధర్,మన్నె సంతోష్,కాసుల భాస్కర్, రాజు,జనగాం రమేష్, పిక్క శ్రీనివాస్,మంగ ఐలయ్య,వల్లపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మిర్యాలగూడ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మిర్యాలగూడ సెప్టెంబర్ 26 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ, ఈ విప్లవ వీరాంగణ పటిష్ఠతను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాతినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "చాకలి ఐలమ్మ అందించిన స్ఫూర్తి యావత్ తెలంగాణకు ప్రత్యేకమైనదని, ఆమె పోరాటం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి" అని అన్నారు. బంటు సైదులు, పురుషోత్తం రెడ్డి, సీతారాం రెడ్డి, పట్టా దక్షులు హనుమంత్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి దాశరాజు శివ, పెద్ద పోయిన వెంకటరమణ, యువర్ మోర్చా పట్టణ అధ్యక్షుడు శంకర్, అజయ్, లక్ష్మారెడ్డి, సభ్యత నమోదు ప్రముఖు కంచు కొమ్ముల వేణు, పోరెడ్డి శ్రీను, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చారిత్రక నాయకుల ఆశయాలను ప్రజలకు చేరవేసే ప్రయత్నాల్లో భాగమని, సమాజంలో స్ఫూర్తి నింపేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని నేతలు అభిప్రాయపడ్డారు.

## విపంచి ఫౌండేషన్ రూపొందించిన డ్రగ్ రహిత గోడ పత్రిక ను ఆవిష్కరించిన ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి




చౌటుప్పల్,సెప్టెంబర్ 26(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో విపంచి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్ రహిత గోడపత్రిక ను చౌటుప్పల్ ఏసిపి పి.మధుసూదన్ రెడ్డి వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం ముందుకొచ్చిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాసును అభినందించారు. అంతేకాకుండా సమాజంలోని ప్రతి పౌరులు తమ బాధ్యతగా డ్రగ్ రహిత సమాజం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్,కో-ఆర్డినేటర్,బూర్గు గోపికృష్ణ,పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా బేగంపేట బ్రిడ్జ్ నిర్మాణం పనులు



ఇప్పటికే వాగులో కొట్టుకుపోయిన పైపులు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్

రాజాపేట,సెప్టెంబర్ 26 (నిజంచెపుతాం)

రాజాపేట మండలం బేగంపేట వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జ్ పూర్తి నాణ్యతాలోపంగా ఇష్టం వచ్చినట్లుగా నిర్మిస్తున్నారని సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ఆరోపించారు. గురువారం ఆయన రాజపేట మండల సిపిఐ కార్యదర్శి చిగుళ్ల లింగం, బృందంతో కలిసి పరిశీలించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే రాకపోకలు నిలిచిపోయాయని దీంతో ప్రయాణికులు ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని చిన్న నీటి ప్రవాహానికే పైపులు కొట్టుకొని పోవడం ఎంతవరకు సబవని ప్రశ్నించారు.హైదరాబాదు నగరానికి దగ్గర మార్గంలో వెళ్లే బేగంపేట రూటు రాకపోకలు నిలిచిపోవడం పట్ల విచారణ జరిపి సంబంధిత కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జెల్ల వెంకటయ్య, కరుణాకర్,లింగం తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను నాటండి పర్యావరణ కాపాడండి




ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)

చెట్లనీ నాటి పర్యావరణానికి పర్యావరణ సమతుల్యతకు తోడ్పడాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్సిసి ఆధ్వర్యంలో, స్థానిక మునిసిపల్ సిబ్బంది సహకారంతో ఎన్సిసి క్యాడేట్లచే చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ నియంత్రణలో వాటి పాత్రతో పాటు, జీవవైవిధ్యం మరియు పర్యావరణ సమతుల్యతకు తోడ్పడే అవసరమైన పర్యావరణ వ్యవస్థ సేవలను చెట్లు అందిస్తాయని,కర్బన ఉద్గారాలను తగ్గించడానికి,జీవవైవిధ్యానికి మద్దతు ఇవ్వడానికి మరియు పర్యావరణ సవాళ్లు మెరుగుపరచడానికి చెట్ల నీ నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.చెట్లు లేకుండా భూమిపై జీవం ఉండదని, చెట్లు నాటడం సామాజిక బాధ్యతని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఉపాధ్యాయులు పసుపులేటి నరేంద్ర స్వామి,రెడ్డిపల్లి సైదులు,పూల నాగయ్య,హేమలత, మేఘరాజు మరియు మునిసిపల్ సిబ్బంది నర్సింహ,బాలసిద్ధులు,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,సెప్టెంబర్ 26(నిజం చెపుతాం):

తెలంగాణ సాయుధ పోరాట నిప్పుకణిక, దొరల పాలిట సింహస్వప్నం బహుజన ఆత్మగౌరవానికి,మహిళా చైతన్యానికి ప్రతీక ఐన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగాచౌటుప్పల్ పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ బండమీది మల్లేష్,కొయ్యడ సైదులు,కామిశెట్టి భాస్కర్,మున్సిపల్ అధికారులు,టీఎంసీ కవిత,ఆర్,పి లు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ చేసిన రజక సంఘ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 26(నిజం చెపుతాం)

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ వడ్డేబోయిన శ్రీధర్,రజక సంఘ నాయకులు పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జిల్లా రజక నాయకులందరూ కలిసి స్థానిక రాయగిరి సహృదయ అనాథ ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని,చాకలి ఐలమ్మ సాయుధ పోరాటాన్ని ఏనాటికి మరువలేనిది అన్నారు. తెలంగాణ రాష్ట్ర మహిళా మణులు అందరూ కూడా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. రత్నపురం పద్మ, గట్టికొప్పుల శ్రీనివాస్,జూపల్లి నాగేష్,సిరికొండ శివకుమార్,మరికుక్కల శీను,బొజ్జ శ్రీనివాస్,బొజ్జ సాంబెష్,నమిలే శ్రీశైలం,మగ్రిపల్లి శీను,బొల్లారం జహంగీర్,సిరికొండ ఉపేందర్,బొమ్మాయి పల్లి పెంటయ్య తదితర రజక నాయకులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ నాయకులు



ఆలేరు సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్బంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో విరాణరీ చాకలి ఐలమ్మ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏఎంసి మాజీ డైరెక్టర్ పత్తి వెంకటేష్,సీనియర్ నాయకులు మోర్తల రమణారెడ్డి,ఆలేటి బాలకిషన్,ఆలేటి అజయ్,ఎండీ ఫయాజ్,టీంకు,ఆలేటి ఎలందర్,ఆలేటి కృష్ణ,చింతపండు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



రజక సంఘం నాయకులు తేరేటిపల్లి శేఖర్

చింతపల్లి సెప్టెంబర్ 26 నిజం చెపుతాం....

తెలంగాణ పోరాట సాయుధ వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు సందర్భంగా కుర్మేడు గ్రామంలో విగ్రహనికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తేరేటిపల్లి శేఖర్, అనంతుల రామకృష్ణ,బుర్రి యాదయ్య గౌడ్,గోరటి సాలయ్య,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ :రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేష్



ఆమె పోరాటం స్ఫూర్తిదాయకం

జూకంటి ప్రవీణ్

రాజపేట, సెప్టెంబర్ 26 (నిజంచెపుతాం)

మహిళాశక్తికి ప్రతిక చాకలి ఐలమ్మ అని తెలంగాణ రాష్ట్ర చాకలి ఐలమ్మ జయంతి రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేష్ అన్నారు. గురువారం రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన జయంతి కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ చరిత్రను భావితరాలకు తెలిసేలా పాఠ్యాంశాలలో కొనసాగించాలన్నారు.ఆ యోధురాలి వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని డిమాండ్ చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చాకలి ఐలమ్మ చిత్రపటాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, నమిల కేదారి,దాచేపల్లి శ్రీనివాసులు,రాజాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, సట్టు నానీ, బిర్రు సురేష్, సట్టు సిద్ధులు, సంగెం మధు,కనకయ్య, అకిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రత్తిపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోకి బీటీ రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు సెప్టెంబర్ 26 (నిజం న్యూస్): మునుగోడు మండలం రెత్తిపెల్లి గ్రామం మెయిన్ రోడ్డు నుండి గ్రామం లోపలికి 30 లక్షల రూపాయల ప్రత్యేక నిధుల తో బిటి ( డాంబర్ ) రోడ్డు పనులు మొదలు పెట్టిన సందర్భంగా మండల నాయకులతో మరియు గ్రామ ప్రజలతో కలిసి కొబ్బరికాయ కొట్టి రోడ్డు విస్తరణ పనిని ప్రారంభించడం జరిగింది. ఏండ్ల నాటి నుండి ఉన్న సమస్య తీరుతున్నందున...వాటికి ఎమ్మెల్యే నిధులు మంజూరు చేసిన సందర్భంగా గ్రామ ప్రజలు గౌరవ శాసనసభ్యులు టైగర్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధ ప్రాతిపదికంగా చెయ్యాలి

తుర్కపల్లి, సెప్టెంబర్ 26(నిజం చెపుతాం) :ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ బెన్ షాలోమ్ తెలిపారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్, ఆర్డీవో అమరేందర్ లు ధరణి పెండింగ్ దరఖాస్తులు, అర్జీల పరిష్కారం, సవరణ పై మండల తాసిల్దార్ దేశ్యా నాయక్, రెవెన్యూ అధికారులతో,సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులను రోజు వారి లక్ష్యం ఏర్పరచుకొని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.రైతుల దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్వీకరించిన దరఖాస్తులను ఆ వారంలోనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తిరస్కరించిన దరఖాస్తుల విషయమై కారణాలు అర్జీదారునికి తెలపాలన్నారు.ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండలంలో 153 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిలో 70 డేటా కరేక్షన్ 20 పిఓపి లో ఉన్నాయని వాటిపై రైతులకు నోటీసు అందజేసి సెక్షన్ 34 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్లికేషన్ ని పరిష్కరించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా డిజిటల్ సభ్యత్వ నమోదులో జిల్లా ముందుంది

**జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 నిజం చెపుతాం

కాంగ్రెస్ పార్టీ మహిళా డిజిటల్ సభ్యత్వ నమోదు లో సూర్యాపేట జిల్లాలో ముందు వరుస లో ఉందని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం లో డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ జాతీయ మహిళా కమిటీ అధ్యక్షురాలు అల్కలాంబ రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ మెంబర్షిప్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభిస్తుందని, ప్రతి కార్యకర్త సభ్యత్వం స్వీకరించాలని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం వారది. ఉపయోగపడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రియాంక గాంధీ ఆశయాలను, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం అద్భుతమైన వేదికగా నిలుస్తుందని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గర చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అందుకు గతంలో ఉన్న సభ్యత్వాలను రెన్యువల్ చేస్తూ కొత్తవారిని చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాండవుల పద్మ , సుగుణమ్మ ,పూలమ్మ గీత తదితరులు పాల్గొన్నారు

# లింగాల లో ఘనంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం




పెన్ పహాడ్ సెప్టెంబర్ 25 నిజం చెపుతాం:

మండల పరిధిలో లింగాల గ్రామంలో సబ్ సెంటర్ లింగాల లో ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు హెల్త్ సూపర్వైజర్ బి సైదులు పాల్గొన్నారు. పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న జరుపుకుంటారు ఇది మానవ ఆరోగ్యము మరియు పర్యావరణం మధ్య ఉన్న కిష్టమైన సంబంధాన్ని గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరము ప్రపంచం మొత్తము ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటారు. ప్రజల శ్రేయస్సు మన పరిసరాల నాణ్యత తో ముడి పడి ఉన్నదని ఇది రిమైండర్ గా పనిచేస్తుంది ఈరోజు గాలి మరియు నీటి కాలుష్యము ప్రమాదకర వ్యర్థ పదార్థాల నిర్వహణ పరిశుభ్రమైన ఆహారాన్ని పొందడం వాతావరణంలో మార్పు వంటి పర్యావరణ సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు చురుకైన చర్యలను తీసుకొనుటకు ప్రభుత్వాలు ప్రోత్సహిస్తాయని ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన బి. సైదులు హెల్త్ సూపర్వైజర్ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా ఆశా వర్కర్లుసుజాత , కనకమ్మ ప్రజలు మొదలగువారు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ పరిధిలో 12 వార్డులోస్వచ్ఛత హి సేవ కార్యక్రమం



నేరేడుచర్ల 26/ (నిజం చెపుతాం న్యూస్) మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఈరోజుస్వచ్ఛత హి సేవ-2024 " కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు నందు " తడి చెత్త - పొడి చెత్త " నిర్వహణపై, ర్యాలీ నిర్వహించి వార్డు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కార్యాలయ అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బందివార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కందులవారిగూడెంలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి సౌమ్యశ్రీ .

పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు.



నేరేడుచర్ల, 26/(నిజం చెపుతాం న్యూస్ ):: స్వచ్ఛత హే సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కందులవారిగూడెం గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులకు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా పెంచికల్ దీన్ని పీహెచ్సీ వైద్యాధికారి సౌమ్యశ్రీ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ముందులను అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, వైద్య సిబ్బంది లీనా, హరికృష్ణసాగర్, జానమ్మ, స్వరూప, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, వైస్ చైర్పర్సన్ సరత



నేరేడుచర్ల, 26/. నిజం చెపుతాం న్యూస్ :

నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపల్ కారాలయంలో ఐలమ్మ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్పర్సన్ అలక సరితలు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులుపాల్గొన్నారు.

## ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయుడు



విజయ్కుమార్, రిటైర్డ్ ఉద్యోగి కోటిరెడ్డిలనుఘన సన్మానం.

నేరేడుచర్ల, 26 ( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణ రెడ్డి ఎంఈవోగా అధనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, గురుపూజోత్సవ కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సెలక్ట్ అయిన నకిరేకంటి విజయకుమార్ను, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్గా పని చేసి రిటైర్డ్ అయిన కోటిరెడ్డిని గురువారం తోటి ఉపాధ్యాయులు శాలవాలు, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ మమిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, ఆనంద్, అశోక్, శ్రీనివాస్, స్వాతి తదితరులు ఉన్నారు.

## మండల టైలర్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ

అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ ఎన్నిక.



నేరేడుచర్ల, 26 /( నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మండల టైలర్స్ వర్కర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.గురువారం పట్టణంలో నిర్వహించిన టైలర్స్ వర్కర్స్ సమావేశంలో అధ్యక్షుడిగా బత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బత్తిని -అంజయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, కనకయ్య, సైదులు, రవి, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, మీరా, రఫీ, గణేష్ తదితరులు ఉన్నారు.

## నేటితరానికి చాకలి ఐలమ్మ ఒక మార్గదర్శి



హుజూర్ నగర్ సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) న్యూస్

-రజక లాండ్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇందిరాల నర్సయ్య

హుజూర్ నగర్ సెప్టెంబర్ 26

ప్రశ్నిస్తే ప్రాణాలు పోతాయన్నంత భయంతో బతుకుతున్న నేటితరానికి చాకలి ఐలమ్మ ఒక మార్గదర్శి అని రజక లాండ్రీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇందిరాల నర్సయ్య అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్థూపం నందు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూఈ భూమి నాది పండిన పంట నాది తీసుకెళ్లడానికి ఆ దొర ఎవడు అంటూ బడుగు జీవుల రక్తాన్ని పీల్చే దొరలకు ఎదురొడ్డి నిలబడిన ధీశాలి చాకలి ఐలమ్మ,అని ఆమె మహిళాలోకానికి, యువతరానికి ఆదర్శం. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరవనిత. ఆమె పేరులేనిదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లేదంటే అతిశయోక్తి కాదనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అలవాల ఉపేందర్, ఇందిరాల రాంబాబు, వడ్లానపు శ్రీను,అంజి,నరసింహారావ ు,పిచ్చయ్య,దుగ్గి నరసింహారావు,సాయిబాబా దుగ్గి బ్రహ్మం,తిరపయ్య ఐ.నరేష్,దీప, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్లపాడు లో బడి చుట్టూ నీళ్లు బురదమయం...బల్లోకి పోయేది ఎట్లా..?



పెన్ పహాడ్ సెప్టెంబర్ 25 నిజం చెపుతాం:

మండల పరిధిలోని పొట్లపాడు లో పాఠశాల చుట్టూ నీళ్లు నిలిచి బురద మయంగా మారినాది అసలు విషయానికి వస్తే గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పొట్లపహాడ్ గ్రామంలోని యుపిఎస్ పాఠశాలలోకి భారీగా వరద రావడంతో మెయిన్ గేట్ ముందల నీరు నిలవడంతో పాఠశాలలోకి వెళ్లటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు బుధవారం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సూర్యాపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పుట్టల శ్రావణ్ నిజం న్యూస్ తో మాట్లాడుతూ గతంలో పాఠశాలలో ఉన్న చెట్లపై నుండి సన్న పచ్చ పురుగులు విద్యార్థులపై పడి పెద్దగా బెందులు దద్దర్లు వచ్చాయని, గ్రామములో విపరీతమైన కుక్కల బెడదతో పాఠశాలలోకి కుక్కలు వచ్చి విద్యార్థిని కొద్ది రోజుల వ్యవధిలో కరిశాయని, పాఠశాల చుట్టూ మురుగునీరు చేరడంతో దుర్వాసన వస్తుందని పారిశుద్ధ్య లోపంతో దోమలు వ్యాపించి అంటువ్యాధులు సోకే అవకాశం ఉన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాలను సందర్శించి నీరు రాకుండా చేయాలని ఆయన ప్రభుత్వ అధికారులను వేడుకున్నారు పాఠశాలలో చుట్టు పేరుకుపోయిన మురుగును తొలగించి విద్యార్థులకు అంటువ్యాధులు సోకకుండాచూడాలనివిద్యార్థుల తల్లిదండ్రులుప్రభుత్వ అధికారులను కోరుకుంటున్నారు...

పెన్ పహాడ్ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలలు పొడిగింపు

హైదరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 26 నిజం చెపుతాం:

అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలలు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ అక్రీడేషన్ కార్డుల గడువు 30 సెప్టెంబర్ తో ముగియగ డిసెంబరు 31, 2024 వరకు పొడిగింపు ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీసీ సంస్థకు ఉత్తర్వులు జారీ చేసిన సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమిషనర్ గతంలో అక్రిడేషన్ల గడువు జూన్ 30నే ముగియగా సెప్టెంబర్ వరకు పొడిగించిన సంగతి తెల్సిందే!

# నిధులు లేవు ఎట్లా?... పంచాయతీ కార్యదర్శుల పై పని భారం...

పెన్ పహాడ్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం:



నిధులు లేవు ఎట్లా పంచాయితీ కార్యదర్శులపై పనిభారం తో ఇబ్బందులు పడుతున్నారు అధికారుల ఒత్తిడికి తోడు ఉదయం సాయంత్రం తేడా లేకుండా పనులు అప్పగించడంతో మనోవేదనకు లోనై సతమతమవుతున్నారు బి ఎల్ వోలు నిర్వహించాల్సిన ఓటరు జాబితా విధులు కూడా కార్యదర్శులకు అప్పజెప్పిన పూర్తి చేసినారు. వీరిపై పనుల భారం తో పాటు నిధుల కొరత సొంతంగా పెట్టుబడులు పెట్టడం అప్పులు చేసి పిల్లల సదువులు కుటుంబం పోషణ నడవక దివాలు తీస్తున్నారు. ఇది సాలదన్నట్లు మండల జిల్లా కార్యాలయాల అధికారుల వేధింపులు ఇటీవల ఎక్కువయ్యాయని ఆరోపణలు ఉన్నాయి దీంతో చేసేదేమి లేక వివిధ కారణాలు చూపుతూ కొందరు సెలవు పై వెళుతుండగా ఉన్న వారిపై అదనపు బాధ్యతలు పడుతున్నాయి పని భారం మానసిక ఒత్తిడితో సతమతమవుతూ విధులు నిర్వహించడం కష్ట మారిందని పలువురు కార్యదర్శులు వాపోతున్నారు ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సామూహిక సెలవులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం ఉదయం ఏడు గంటలకే క్షేత్రస్థాయి నుంచి డైలీ శానిటేషన్ కోర్టు (డి ఎస్ ఆర్) పంపించాలి నిత్యం మురుగు కాలువ ల శుభ్రం, వీధి దీపాల నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్లు, రోడ్లు పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలు, ఉపాధి హామీ, నర్సరీ, మొక్కల పరిరక్షణ, గ్రామీణ నీటి సరఫరా, ఓటర్ లిస్ట్ తయారీ ఇలా అన్ని చోట్లకి వెళ్లి ఫోటో దిగి ప్రత్యేక యాప్ లో పోస్ట్ చేయాలి, ఈ విషయములో కొందరు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ కార్యదర్శులకు మధ్య వివాదాలు తలుతూ ఉన్నాయి జీతాలు ఇవ్వడం లేదని పారిశుద్ధ్య కార్మికులు విధులకు నిరాకరిస్తుండటంతో కార్యదర్శులు ఆందోళనకు తప్పని పరిస్థితి. అత్యవసర పనులకు కార్యదర్శుల పెట్టుబడి సర్పంచుల పదవీకాలం ముగియడం. పంచాయతీలకు ఖజానా ఖాళీగా ఉండడం. సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో నీటి సరఫరా, పారిశుద్ధ్య ఇతర ఇతర పనులకు వారు ముందుకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారు దీంతో పాటుగా గ్రామంలో అత్యవసర పనులకు కార్యదర్శిలు జేబు నుంచి చెల్లించాల్సి వస్తుంది ఇప్పటికే కార్యదర్శులు ఒక్కో పంచాయతీలు లక్ష నుంచి రెండు లక్షలు మేజర్ పంచాయతీల్లో ఐదు లక్షల వరకు వివిధ పనుల నిమిత్తం ఖర్చు చేసినట్లు చెప్తున్నారు..

## ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగానే రేషన్ కార్డులకు దరఖాస్తులు నారాయణ ప్రవీణ్ రెడ్డి



పెన్ పహాడ్ సెప్టెంబర్ 26 నిజం చెపుతాం:

ఆరు గ్యారంటీల అమలులో భాగంగానే రేషన్ కార్డులకు అక్టోబర్ రెండవ తారీకు నుండి దరఖాస్తులు చేసుకోవాలని మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి అన్నారు ఆయన బుధవారం నిజం న్యూస్ తో మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేస్తుందని తెలిపారు కొత్త కార్డుల కోసం అక్టోబర్ రెండు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని సూచించారు రేషన్ కార్డుల జారీకి విధివిధానాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కార్డుల జారీకి పటిష్ట కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తుందని ఆయన అన్నారు అర్హులందరికీ డిజిటల్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం విధివిధానాలు డిజిటల్ కార్డుల విషయమై ముఖ్యమంత్రి సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశ %శీ%చేసి దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ప్రతి ఒక్కరికి డిజిటల్ రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు..

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## అనంతపురంలో క్లినిక్ సీజ్



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర సెప్టెంబర్ 26 :
అనంతపురంలోని రామచంద్ర నగర్ లో లావణ్య క్లినిక్ ను గురువారం డిఎంహెచ్ఓ డా.దేవి సీజ్ చేశారు. అనుమతులు మండలం హంసపల్లి గ్రామానికి చెందిన వేలూరు రాధా అనే మహిళకు శాస చికిత్స చేయడంతో ఆపరేషన్ వికటించింది. భర్త కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో జిల్లా వైద్య అధికారిని దేవి ప్రాథమిక విచారణ చేసి ఆసుపత్రిని సీజ్ చేసింది.

## స్మార్ట్ సిటీ దోపిడీతో సంపూర్ణదివాళా తీసిన కాకినాడ

**ఈ నగరానికి ఏమయ్యింది...!?**





నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 26:రోమ్ నగరం తగలబడుతుంటే హిట్లర్ ఫిడేలు వాయించుకుంటూ కాలక్షేపం చేసినట్టుగాకాకినాడ నగరం తీవ్ర ఆర్థిక మాంద్యంతో అభివృద్ధి పనులు రోడ్లమరమ్మత్తు లు వీధి దీపాల నిర్వహణ చెత్తల తరలింపు, పూడికతీత పనులు ముంపు నివారణ చేయ లేక తల్లడిల్లుతుంటే, కమీషనర్ బంగ్లాకు నిధులు వెచ్చించి అవసరం లేని పనులతో దుబారా చేయడం ఎంతవరకు సమంజస మని పౌరసంక్షేమ సంఘం ప్రశ్నించింది. 50శాతం స్వంత కార్లు వినియోగిస్తూ కార్పోరేషన్ సొమ్మును అద్దె కార్ల పేరిట లూటీ చేస్తున్న యంత్రాంగం తీరు తగదన్నారు. అత్త సొమ్ము అల్లుడు ధార బోసినట్టుగా స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హయాంలో ఇదే రీతిగా గత అధికారులు వాడిన టాయిలెట్స్, స్విమ్మింగ్ పూల్ మున్నగు ఫర్నిచర్ సామాగ్రి, టైల్స్ రంగులు తొలగించి కోటి రూపాయల దుబారాతో సివిల్ పనులు, హార్డ్ వేర్ వస్తువులు, ఫర్నిచర్ మార్చి హంగులు చేసుకున్నారన్నారు. స్మార్ట్ సిటీగా అప్ గ్రేడ్ అయిన తరువాత విజిలెన్స్ ఎ సి బి దర్యాప్తులు లేక గడచిన ఎనిమిదేళ్ళ కాలంలో వందల కోట్ల రూపాయల అవినీతి దుబారా పనులు జరగడం ప్రస్తుత ఆర్థిక మాంద్యానికి కారణమయ్యిందన్నారు. ఇంజనీరింగ్ ఉన్నతాధి కారులు గోదావరి క్రిష్ణా పుష్కరాలున్న చోటికి బదిలీ కావడం, నిధులు పుష్కలంగా వున్నప్పుడూ పదే పదే కాకినాడకు రావడం పరిపాటిగా వుందన్నారు. ప్రభుత్వం మారినా స్థానిక ప్రభుత్వంలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులతో పాటిస్తున్న పొదుపు నిర్వహణ ఇదే నా అని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి గా జిల్లా కేంద్రం లో కలెక్టర్ వున్నప్పటికీ గత రెండేళ్లుగా 4గురు కలెక్టర్లు మారినప్పటికీ ఒక్కరోజు కూడా ఎటు వంటి సమీక్షలు నిర్వహించలేదన్నారు. సిటీ రూరల్ ఎమ్మెల్యే లు, ఎంపీ కార్పోరేషన్ ఆర్థికమాంధ్యాన్ని అధిగమించే చర్యలు చేపట్టాల్సిన బాధ్యత వుందన్నారు. గతుకుల రోడ్లపై ఇటుక ముక్కలతో గోతులు పూడ్చుకుంటున్న దుస్థితికి స్మార్ట్ సిటీ చేరడం సిగ్గుచేటన్నారు. స్మార్ట్ సిటీ దోపిడీ వలన కాకినాడ కార్పోరేషన్ దివాళా కంపెనీగా మిగిలిపోయిందన్నారు. జిల్లా మంత్రి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్, మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ దిగజారుతున్న పౌర సౌకర్యాల పట్ల మెరుగైన నిర్వహణ కోసం ఆర్థిక దుబారా అరిక ట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు.

## నరకప్రాయంగా ఏలేశ్వరం - అడ్డతీగల రోడ్డు.....



నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)సెప్టెంబర్ 26: వర్షాలు కురుస్తూ చెరువులుగా మారుతున్నందున పక్కా రోడ్ వేసే వరకు వాహనాలు వెళ్లేందుకు వీలుగా తాత్కాలిక ఏర్పాట్లు అయినా చేసేందుకు శాసనసభ్యులు దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలో ఏజన్సీ ముఖ ద్వారమైన ఏలేశ్వరం - అడ్డతీగల ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారింది. సుమారు 12 కిలోమీటర్లకు పైగా పొడవునా ఏర్పడిన గోతులు నరకాన్ని తలపి స్తోంది. ఏలేశ్వరం మీదుగా ఏజన్సీకి ఈ మార్గమే ప్రధానమైన రహదారి నిత్యం ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలు క్షణం తీరికలేకుండా తిరుగుతుంటాయి. జడ్డంగి అన్నవరం, గొంటివానిపాలెం ప్రాంతాలలో క్వారీలకు చెందిన భారీ వాహనాల కారణంగా ఎప్పటికప్పుడు రోడ్డు అధ్వాన్నంగా మారుతోంది. ఇప్పటికే పడిన గోతులలో వర్షపు నీరు చేరడంతో వాహనాలు గోతులలో పడి ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా వాహనాలు దెబ్బతింటున్నాయి. కార్లుకు అయితే అడుగుభాగలు తగులుతున్నాయి...పట్టుమని పది కిలోమీటర్లు లేని గోతుల రూట్లో గంటల తరబడి ప్రయాణించాల్సి వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు అంటే..ప్రజలకు ప్రాణ సంకటంగా మారింది.

## మనిషికి మరణం ఉంది నేత్రానికి పునర్జన్మ ఉంది..... నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి





పార్వతీపురం సెప్టెంబరు 26(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలోని సీతానగరం మండలం లోని పెదఅంకలాం గ్రామానికి చెందిన వారణాశి అప్పాలనరసమ్మ వయసు 82 సంవత్సరాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యరీత్య మరణించినది. అయితే జిల్లాలో నిర్వహించిన నేత్రదానం పక్షోత్వాల్లో నేత్రదానానికి సంబంధించి అవగాహన మరియు ప్రాముఖ్యతలు వివరించిన కారణంగా ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఆర్. ఎమ్. ఓ మరియు నేత్ర వైద్య నిపుణురాలు డా శ్యామల తో నేత్రాలను దానం చేయాలని ఆమె నేత్రాలతో ఇంకొక ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించే భాగ్యం మాకు కలిగించాలని కోరారు. ఆమె వెంటనే జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డిని సంప్రదించి వెంటనే ఏర్పాట్లు చేయమని చెప్పారు. అతను వెంటనే విజయనగరము ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ నేత్ర నిధిని సంప్రదించిన వెంటనే సిబ్బంది బయలుదేరి జిల్లాఆసుపత్రి కి చేరుకొని అప్పలనరసమ్మ కళ్ళకు సంబంధించిన రెండు కార్నియాలు సేకరించిన వెంటనే బయలుదేరి వాటితో పూర్తిగా అంధత్వం తో బాధపడుతున్న ఇద్దరు అంధులకు అమర్చి వారికి కంటిచూపును ఇవ్వవచ్చని తెలిపారు. నేత్రదాత కుటుంబ సభ్యులను వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రసాదరావు,కార్యదర్శి సత్యం మరియు సిబ్బంది అభినందించారు. ఇలాగే మరణానంతర నేత్రాలను దానం చేయాలనుకునేవారు జిల్లా అంధత్వ నివారణ సంస్థను సంప్రదిస్తే తగు ఏర్పాట్లు చేసి నేత్రాలను స్వీకరించి వేరొక ఇద్దరు అంధులకు అమర్చేటట్లు చేస్తామని జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమములో రెడ్ క్రాస్ నేత్రనిధి ఆప్తాలమిక్ టెక్నీషియన్ రమణ, నేత్ర వైద్య సహాయకుడు రమేష్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సప్పర్లలో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం 200 మందికి వైద్యం చేసి మందులు పంపిణీ



నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి (సెప్టెంబర్ 26)అల్లూరి సీతారామరాజు జిల్లా జికే వీధి మండలం గాలికొండ పంచాయితీ ఇటీవల కొండచరియలు విరిగిపడిన చట్రాపల్లి గ్రామ సమీపంలో సప్పర్లలో ప్రజా ఆరోగ్య వేదిక, సరదా ట్రస్ట్, అల్లూరి విజ్ఞాన కేంద్రం, మెడికవర్ సహకారంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మెగా వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది.ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బలాదేవ్,ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర నాయకులు కామేశ్వరరావు,గాలికొండ ఎంపీటీసీ సభ్యులు అంపురంగి బుజ్జిబాబు మాట్లాడుతూ భారీ వర్షాలకు చట్రాపల్లి గ్రామంలో 6 ఇల్లులు కొట్టుకుపోయి ఒక మహిళ మృతి చెందిందని ముగ్గురు గాయాలు పాలయ్యారని 70 మేకలు,8 పశువులు, వందలసంఖ్యలో కోళ్లు చనిపోయి దుర్గంధంతో తీవ్ర ఇబ్బంధులకు గురైన ఆదివాసీ మారుమూల ప్రాంతంలో వైద్యం అందించడం సాహసంతో కూడిన విషయమని ఆదివాసీ ప్రజలకు ఆదివాసీ గిరిజన సంఘం మెగా వైద్య శిబిరాలు,రగ్గులు పంపిణీ వంటి అనేక సేవ కార్యక్రమాలు చేస్తుందిని వర్షానికి సైతం లెక్కచేయకుండా మారుమూల చట్రాపల్లి,జంప్పలోవ, సప్పర్ల, గాలికొండ,ఎర్రగడ్డ, ఆకులూరు,పంచలబంధ,నిమ్మగొంది గ్రామాల ఆదివాసులకు సప్పర్ల లో వైద్య శిభిరం నిర్వహించి వందలాది మందికి వైద్యం చేసి మందులు పంపిణీ చేయడం జరిందన్నారు . మెడికవర్ వైద్యులు డాక్టర్ జి భాగ్యరాజు (పిజిషియన్) డాక్టర్ శ్రవణ్ కుమార్ (గుండె వైద్య నిపణులు) వి కిరణ్ కుమార్ (కోర్డ్ నెటర్) మరియు సిబ్బంది బీపీ, సుగర్,ఈసీజీజీ పరీక్షలు నిర్వహించడంతో పాటు జ్వరం,తలనొప్పి,ఒళ్ళునొప్పులు, కీళ్లనొప్పులు, చర్మవ్యాధులు,కడుపుమంటలకు వైద్యం చేసి మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం జీకే వీధి మండల కార్యదర్శి కొర్రా బాలయ్య, సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, బాబూరావు, గాలికొండ మాజీ సర్పంచ్ గెమ్మల మల్లీశ్వరి,చందరావు, ఆశా కర్యకర్తలు సత్యవతి,రుక్మిణి, కాసులమ్మ,అంపురంగి బుజ్జిబాబుగాలికొండ ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు

## జి కే వీధి మండలంలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 26) బుధవారం జీకే వీధి మండలం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక గౌరవ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ జర్రా సింహాచలం సమక్షంలో గౌరవ అధ్యక్షులు శ్రీ బి వీరబాబు అధ్యక్షతన జరిగింది.లి డిటిఎఫ్ జీకే వీధి సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీ ఎస్ వినోద్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎం లక్ష్మణరావు , శ్రీ కే జీవన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడినారు. మరియు.లిఉపాధ్యక్షు: శ్రీ ఎస్ కృష్ణ ప్రసాద్ గారు, శ్రీ కే శ్యాంసుందర్ మహిళా అధ్యక్షులు: శ్రీ ఎస్ శాంత కుమారి

మహిళా కార్యదర్శి: శ్రీ వీ లలిత కుమారి కోశాధికారి: శ్రీ డి రవి ప్రసాద్లి

ఆడిట్ కమిటీ: శ్రీ జీ సత్యనారాయణ , శ్రీ జి ప్రభాకర్ రావు శ్రీ ఎస్ వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిలర్స్: శ్రీ ఎస్ జోగన్న పడాలు , శ్రీ ఏం పెద బాలరాజు, శ్రీ జి పరమేశ్వరరావు , శ్రీ యం వీరయ్య దొరగారు, శ్రీ ఎం.వి. రమణ లిలిముఖ్య సలహాదారులు: శ్రీ ముర్ల వెంకటరమణ , శ్రీ ఎస్ ప్రకాష్ కుమార్ లిముఖ్య సభ్యులు: శ్రీ జి సురేష్ కుమార్, శ్రీ వై శేషగిరి , పి .నాగార్జున, ఎస్. భానుప్రకాష్, ఎం .సాయి కుమార్,ఎస్.చిన్నారావ్,వి.రమేష్ తదితరులు ఎన్నికైనారు.లిడిమాండ్స్ :

1.జీవో నెంబర్ 3 పునరుద్ధరణ2.సిపిఎస్ రద్దుచేసి ఓపీఎస్సీ అమలు చేయాలి

3.జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి 4.2024 డీఎస్సీలో పోస్టులను పెంచి విద్యావ్యవస్థను పటిష్ట పరచాలి

## ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహణ



పార్వతీపురం, సెప్టెంబర్ 26(నిజం చెపుతాం ప్రతినిధి) : ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యారోగ్యశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆశా గ్రీవెన్స్ సమావేశంలో పలువురి ఆశా కార్యకర్తలు వారి వినతులను తెలియజేసారు.అదేవిధంగా కొంత మంది ఆశాలు మాట్లాడుతూ వృత్తిరీత్యా కొన్ని సందర్భాల్లో ఎదుర్కుంటున్న సమస్యలను తెలియజేశారు. ఆశా కార్యకర్తల వినతులను లిఖిత పూర్వకంగా డిఎంహెచ్ఓ కు సమర్పించారు. గ్రీవెన్స్ ద్వారా అందజేసిన వినతుల్లో ప్రస్తావించిన అంశాలను పరిశీలించి తగు పరిష్కారం చూపిస్తామని డిఎంహెచ్ఓ అన్నారు. క్రమానుగతంగా ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు వృత్తి రీత్యా వారు నిర్వర్తించాల్సిన కార్యకలాపాలు వివరిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలను సకాలంలో తెలుసుకోవడంలో ఆశా పాత్ర కీలకమని అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిసిఎం విజయలత, డెమో యోగీశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

## అదరహో అనిపించేలా మోడరన్ డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ పార్టీ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా, (రామచంద్రపురం)సెప్టెంబర్ 26..
నిజం చెపుతాం న్యూస్..



విద్యార్థుల్లో సృజనాత్మక ప్రతిభను వెలికితీసే ఉద్దేశ్యంతో మోడరన్ విద్యాసంస్థలు ప్రతీ సంవత్సరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం పసలపూడి ఫంక్షన్ హాల్ నందు లయన్ జి. వి. రావు డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ అదరహో అనేలా జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక అంశాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రత్యేకంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థినులు ప్రదర్శించిన క్లాసికల్ డాన్స్ హైలైట్ గా నిలిచింది.అనంతరం ఫస్ట్, ఫోర్త్ సెమిస్టరు నందు ప్రతిభ చూపిన 25మంది యూనివర్సిటీ ర్యాంకర్స్ కి అధినేత లయిన్ జి. వి. రావు, ప్రిన్సిపాల్ పి. వెంకటేశ్వర్లు, అకడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి మెరిట్ అవార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .... యువత అన్ని రంగాలలోనూ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మోడరన్ అధినేత జి.వి. రావు మాట్లాడుతూ ... అత్యధిక యువ జనాభా కలిగిన దేశం మన భారతదేశమని, మానవ వనరులను మించిన సంపద లేదని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని అభిలాషించారు. కార్యక్రమంలో మోడరన్ డిగ్రీ కాలేజ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కు పెద పెంకి విద్యార్థుల విరాళం



పార్వతీపురం సెప్టెంబరు 26(నిజం చెపుతాం ప్రతినిధి) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం బలిజిపేట మండలం పెద పెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళాలు పోగు చేసి 20 వేల రూపాయలను జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ కు అందజేశారు. గురువారం పెద పెంకి పాఠశాల హెచ్ఎం ఎం భాస్కరరావు, బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం నేతృత్వంలో విద్యార్థులు 20 వేల నగదును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం ఎంతో మంచి ఆలోచనతో విద్యార్థులు విరాళాలు సేకరించి ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులను, పాఠశాల హెచ్ఎం ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి జి పగడాలమ్మ, ఏపీవో శంకరరావు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలి- మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్

ఉద్యోగోన్నతి పొంది మన్యం జిల్లా కు వచ్చిన ఎస్సైలను, ఏఎస్సైలను అభినందించిన జిల్లా ఎస్పీ

పార్వతీపురం, సెప్టెంబరు 26(నిజం చెపుతాం ప్రతినిధి) : అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా పని చేస్తూ, ఇటీవల ఎస్ఐలు గా ఉద్యోగోన్నతి పొందిన ఇద్దరు ఎస్ఐ లను మరియు ఏఆర్ఎస్ఐ గా పనిచేస్తూ ఆర్ఎస్ఐ గా , హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తూ ఎఎస్ఐ గా ఉద్యోగోన్నతి పొందిన నలుగురిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అభినందించారు. ఇటీవల విశాఖపట్నం రేంజ్ పరిధిలోని శ్రీకాకుళం,విజయనగరం జిల్లాల్లో పని చేస్తున్న ఎఎస్ఐలకు, ఏఆర్ఎస్ఐ కు విశాఖపట్నం డిఐజి గోపినాథ్ జట్టి, ఐపిఎస్ ఉద్యోగోన్నతులు కల్పించి, వారు విధులు నిర్వహించేందుకు జిల్లాలను కేటాయించారు. ఇందులో భాగంగా,శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎఎస్ఐ షేక్ మస్తాన్ ( ఏఎస్ఐ-786), అదే జిల్లా ఎస్ డి పిఓ కార్యాలయంలో పనిచేస్తున్న మణిబాబు( ఏఎస్ఐ-648) లకు ఎస్ఐ లుగా, విజయనగరం జిల్లా



బాడంగి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న హెచ్ సి సన్యాసిరావు ( హెచ్ సి-82)కు ఎఎస్ఐగా , కుమారస్వామి( ఏ ఆర్ ఎస్ ఐ) కి ఆర్ఎస్ఐ గా ఉద్యోగోన్నతులు లభించాయి. వీరిని పార్వతీపురం మన్యం జిల్లాలో పని చేసేందుకుగాను విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి ఉత్తర్వులు జారీ చేయడంతో, జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ఎదుట హాజరై, జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసారు. ఉద్యోగోన్నతులు పొందిన అధికారులును జిల్లా ఎస్పీ అభినందించి, ఉద్యోగోన్నతులతో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. త్వరలో జిల్లాలో పని చేసేందుకు పోలీసు స్టేషనులకు బదిలీ చేస్తామని, సమర్థవంతంగా పని చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా ఎస్పీ వారికి దిశా నిర్దేశం చేసారు.

## సీఎం సహాయ నిధికి విరాళం అందజేసిన శ్రీజన్ గ్లోబల్ స్కూల్ సిబ్బంది

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయం కోసం సీఎం సహాయ నిధికి పార్వతీపురంలో ఉన్నటువంటి శ్రీజన్ గ్లోబల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రుల కలిసి సేకరించిన లక్ష రూపాయల చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ కి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం కోసం ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. స్కూల్ కరెస్పాండెంట్ యు. శ్రీను, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు



- జిల్లా పర్యాటక మండలి అధ్యక్షులు ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 26): ఈ నెల 27వ తేదీ శుక్రవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా పర్యాటక మండలి అధ్యక్షులు, కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక తలారిసింగి కూడలి నుండి కలెక్టరేట్ వరకు గిరిజన జానపద నృత్యాలు, సంగీత వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహిస్తామని అనంతరం సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలనతో వేడుకలు జరుగుతాయని తెలిపారు. అతిథుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పర్యాటకంపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం, యువ టూరిజం కో-ఆర్డినేటర్లకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని, అరకు-లంబసింగి స్వదేశీ దర్శన్ -2.0 లోగో ఆవిష్కరణ ఉంటుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో రాజకీయ ప్రతినిధులు, ప్రజలు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

# ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలు

**విద్య, వైద్యం, మెనూ అమలుపై సమీక్ష**

**విద్యార్థులకు దీర్ఘకాల వ్యాదులుంటే మెరుగైన వైద్యం ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్**



నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (సెప్టెంబరు 26) గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మోనూ అమలు చేయాలని ఐటిడి ఏ పి.ఓ. వి. అభిషేక్ ఆదేశించారు. ఐటిడి సమావేశ మందిరంలో 11 మండలాల ఎటిడబ్ల్యూ ఓ లు, ప్రధానోపాధ్యాయలు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో గురువారం విద్య, వైద్యం, మెనూ అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరాకు టెండరు ఖరారు చేసామని చెప్పారు. సరుకులు సరఫరా లో నాణ్యతలు లేకపోతే తిరస్కరించాలని సూచించారు. పామాయిల్ కి బదులు సన్ ఫ్లవర్ ఆయిల్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మెనూ అందిస్తే ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. ప్రధానోపాధ్యాయులే డిప్యూటీ వార్డెన్గా విధులు నిర్వహిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలుంటే వెంటనే ఆసుపత్రి తరలించి వైద్యం అందించాలని సూచించారు. అన్నారు. పాఠశాలల్లో బేస్లైన్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఎబిసిడి కేటగిరీలుగా విభజించి సిడి కేటగిరీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చదువుతున్న విద్యార్థులతో వెనుకబడిన విద్యార్థులను చదివించాలని చెప్పారు. మూడవ తరగతి పాఠ్యాంశాలను పది విద్యార్థులు చదవ లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్టోబరు 1 తేదీ నుండి 31 వ తేదీవరకు వెనుకబడిన విద్యార్థులతో బాగా చదివించి నవంబరు 15న విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పరిశీలించారు.

ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేకంగా సిక్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలుంటే సిక్రూంలో ఉంచి ఒక పూట గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించాలని చెప్పారు. దీర్ఘకాల ఆరోగ్య సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే విశాఖపట్నం తరలించి వైద్యం అందిస్తామన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం శ్రమదానంతో మనబడి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలల నుండి తలిదండ్రులతో మాత్రమే బయటకు పంపించాలని చెప్పారు.

డి. ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలంలో నిరంతరం వైద్య సమస్య పరిష్కారాని, అంబులెన్సులను సమకూర్చడానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. ఐదుగురు సిబ్బంది నిత్యం ఫోన్ కాల్స్ స్వీకరిస్తారని 08935 51 737 0 63039 21374 ?? 5 చేసి వైద్య సౌకర్యాలు పొందాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షించాలని చెప్పారు. కేరీర్ గైడెన్స్ పై ఉపాధ్యాయులుకు శిక్షణ అందిస్తామన్నారు. ప్రకాశం జిల్లా నుండి మార్గదర్శి అనే కేరీర్ గైడెన్స్ సంస్థ ఆధ్వర్యం రంపచోడవరంలో శిక్షణ అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ అందించి అనంతరం వారితో మిగిలిన ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ శిక్షణ ఇస్తామని చెప్పారు.

ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంన్చార్జి ఉప సంచాలకులు రజని, సహాయ గిరిజన సంక్షేమాధికారులు, 11 మండలాల ఎల్ ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాట్రపల్లి ఘటన బాధితులకు పాడేరు డివిజన్ సర్పంచులు ఆర్థిక సహాయం



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( సెప్టెంబర్ 26)

ఈరోజు జీకే వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రపల్లి గ్రామ వరద బాధితులకు పాడేరు డివిజనల్ సర్పంచులు కొంతమంది డొనేషన్ వేసుకొని వరద బాధితులకు నిత్యవసర సరుకులతో పాటు. ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ సర్పంచుల తరఫున తమకు తోచిన సహాయం చేయడం జరిగింది. అలాగే అనేక రాజకీయ పార్టీలు ఉద్యోగస్తులు స్వచ్ఛంద సంస్థలు ఆ గ్రామస్తులకు సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ. ఆ గ్రామస్తులకు పునరవాసం కల్పించాలని కోరారు ఎందుకంటే వరద వల్ల ఊరికి మధ్య పెద్ద గాడి ఏర్పడటం వల్ల ఎప్పుడు వర్షాలు పడ్డ ఆ గ్రామం కొట్టుకొని పోయే పరిస్థితి ఉంది కాబట్టి. ఆ గ్రామస్తులకు వేరే చోట స్థలం కేటాయించి ఆ స్థలంలో వాళ్లకు స్లాబ్ ఇల్లులు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకూ గిరిజన ప్రాంతంలో ఉన్న అన్ని పార్టీల నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు తోడుగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మఠం పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచులు తరపున మీ గ్రామానికి ఎప్పుడు అండగా నిలుస్తామని. అలాగే మీ గ్రామానికి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే విధి పంచాయతీ సర్పంచ్ కొర్ర సుభద్ర. రింతడ పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి. హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమ్మెట వెంకట పూర్ణిమ. పెదవలస పంచాయతీ సర్పంచ్ పాంగి కృష్ణవంశీ స్థానిక ఎంపిటిసి అంపరంగి బుజ్జిబాబు సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ. గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి బాలయ్య.స్థానిక మాజీ సర్పంచ్. గ్రామస్తులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు

## మాకు కొత్త టీచర్ ని నియమించండి



అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం మొండిగడ్డ పంచాయితీ గుడివాడ గ్రామం ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న స్కూల్ టీచర్ గత నెల రోజుల కిందట పదవి విరమణ పొందడంతో గత నెల రోజుల నుండి టీచర్ లేక విద్యార్థులు చదువుకు దూరం అయ్యారు సంబంధిత అధికారులు స్పందించి మా యొక్క స్కూల్ కి కొత్త టీచర్ నియమించాలని గుడివాడ గ్రామ పెద్దలు అలాగే యూత్ అలాగే పిల్లలు తల్లిదండ్రులు కోరడమైనది

## ఈ రోజు మీకోసం రద్దు

- జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (సెప్టెంబర్ 26:) ఈనెల 27వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఫిర్యాదుదారులకు ఎటువంటి సమస్య లేకుండా ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఫిర్యాదుదారులు గమనించి నీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## సోషల్ మీడియా ట్వీట్స్ సమాజానికి మేలు కంటే కీడు చేస్తున్నాయి




-సానిగూడెం మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాస రావు

ఏలూరు సెప్టెంబర్ 26( నిజం పత్రిక ప్రతినిధి) : దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం సానిగూడెం గ్రామపంచాయతీలో గురువారం స్వచ్ఛతాహి సేదా కార్యక్రమం పంచాయితీ మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే త్రాగునీరు పారిశుధ్యం వ్యక్తిగత పరిశుభ్రత వాటి అంశాలపై తగు జాగ్రత్తలు పాటించాలని గ్రామ ప్రజలకు విన్నవించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛతహి ర్యాలీ నిర్వహించారు. సోషల్ మీడియా పోస్టింగులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలే తప్ప మత విద్వేషాలను, ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా ట్రోల్ చేయడం వల్ల సమాజానికి మేలు కంటే కీడే ఎక్కువగా జరుగుతుందన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 100 విజయాలను సాధించింది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్ తో పాటు పాత బకాయిలను అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే రూ. 7 వేలు అందించిందన్నారు. జగన్ ప్రభుత్వం చంద్రన్న బీమా పేరును జగనన్న బీమా అని మార్చి ప్రజలకు భీమా ద్వారా ధీమా దీనివల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు. ఇలాంటి జగన్ మన ప్రజాస్వామ్యంలో ఉండడం మన దురదృష్టకరమన్నారు. ఓటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వచ్ఛత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో అమలు చేస్తున్న కార్యక్రమాలు ఇటు గ్రామ ప్రజలతో పాటు రైతులను ఉత్సాహపరిచే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికుడు టిడిపి మాజీ సర్పంచ్ యలమర్తి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మద్ద రమణ, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ

## - ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్



ఇల్లంతకుంట, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్య%శీ%లో ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు , తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరనారి , కమ్యూనిస్టు ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ చాకలి ( చిట్యాల ) ఐలమ్మ గారి 129వ జయంతిని పునస్కరించుకుని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ ఐలమ్మ సామాన్య కుటుంబంలో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం గ్రామంలో సెప్టెంబరు 26న ఓరుగంటి మల్లమ్మ-సాయిలుకు నాలుగవ సంతానంగా జన్మించిందని,పాలకుర్తి కి చెందిన నర్సయ్యతో బాల్య వివాహం జరిగిందని,తన కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండడంతో చాలా కష్టాలు అనుభవించిందని,భూమికోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరీ విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ భూస్వాములు , రజాకార్లు , దేశ్ముకులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో మట్టి మనుషులు చేసిన మహోన్నత పోరాటమే వీర తెలంగాణ రైతాంగ సాయుద పోరాటమని కొనియాడారు.1940 నుండి 1944 మధ్య కాలంలో రజాకార్ల అరాచకంపై వ్యతిరేకంగా పోరాడి ఎర్ర జెండా పట్టిందని అట్టి పోరాటం వల్లనే నిజాం ప్రభుత్వం భారత ప్రభుత్వంలో తెలంగాణ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంతో ఏ మాత్రం సంబంధంలేని కొంతమంది మనువాద వ్యక్తులు చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంన్నారన్నారు . తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ పోరాట అమరులను స్మరించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ విలీన వారోత్సవాలను నిర్వహించమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవాలు - వక్రీకరణలు పుస్తకం అందరు చదవాలన్నారు. భవిషత్తు తరాలు విద్యార్థులు, యువత, ప్రజలు, మహిళలు ఐలమ్మ గారి చరిత్రను ఆదర్శంగా తీసుకొని పోరాటం చెయల్లన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శి వరకోలు మల్లయ్య, సావనపెల్లి రాములు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు పినకాశి నాగరాజు, కార్యదర్శి చిగుర్ల అనిల్ కుమార్ నాయకులు గారిగే రవి,దార సుమంత్,చిట్యాల నరేష్, పవన్,శివ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వం అసంబద్ధంగా ఉన్న జీవో 25 సవరించాలి

## - టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్



కోనరావుపేట, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం)టిఆర్టిఎఫ్ కోనరావుపేట మండల శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం రోజున టిఆర్టిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి హాజరైన టీఆర్టీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ...ప్రభుత్వ ఉత్తర్వులు జీవో 25 ప్రకారం పాఠశాల విద్యలో రేషనలైజేషన్ చేయాలని 2021లో జీవన విడుదల చేశారని అన్నారు.అట్టి ఉత్తర్వులు అశాస్త్రీయంగా ఉన్నాయని ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు నిలుపుదల చేశారు.ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పాత 25 జీవోను ఎలాంటి సవరణ లేకుండా యధాతథంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం సరికాదన్నారు.11 మంది విద్యార్థులకు ఇద్దరూ ఉపాధ్యాయులు అలాగే 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులు ఉంచడం అనేది అసంబద్ధంగా ఉన్నది. దీనివల్ల ప్రాథమిక విద్య పూర్తిగా కుంటుపడే అవకాశం ఉన్నది. ప్రమాణాల ప్రకారంగా మరింత వెనుకబడే అవకాశం ఉందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూసి, 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయున్ని కేటాయించాలన్నారు.బోధనేతర పనులకు మరియు పాఠశాలల పర్యవేక్షణకు ప్రతి పార్టీ పాఠశాలకు ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధాన ఉపాధ్యాయిని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.బదిలీ రిలీవ్ కానీ ఉపాధ్యాయులను అదనంగా ఉన్నారని వర్క్ అడ్జస్మెంట్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు.అదనంగా తేలిన ఉపాధ్యాయులను బదిలీ అయి ఉంటే ముందుగా రిలీవ్ చేసి నూతన పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యారంగం బలోపేతం చేయడానికి చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి గారు ప్రకటిస్తుంటే మరో పక్క అశాస్త్రీయమైన రేషనలైజేషన్ చేయడం ఆలోచన విధానానికి విరుద్ధమైన ప్రక్రియ అన్నారు.ఇటీవల ఎస్జీటీల బదిలీల సందర్భంలో విడుదల చేసిన ఆదేశాలను అమలు చేసి సర్దుబాటు ముందుగా బదిలీ అయిన ఎస్జీటీలను రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రజన్నా సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, కోనరావుపేట మండల అధ్యక్షులు సుల్తాన్ రాజు, జిల్లా కోశాధికారి మహేషుని లక్ష్మీనారాయణ, సిరిసిల్ల మండలాధ్యక్షుడు పోతుగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి



(నిజం న్యూస్) పెబ్బేరు మండలం సెప్టెంబర్ 26 భూమికోసం భక్తి కోసం నేల తల్లి విముక్తి కోసం ఆనాడు రజాకర్లపై తిరగబడి తెలంగాణలో కీలక భూమిక పోషించిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా వివిధ రాజకీయ హోదాలో ఉన్న కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ నాయకులు ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ మాట్లాడుతూ ఆమె గొప్ప పోరాటపాటిమగల నాయకురాలు ఆనాటి రజాకర్లను ఎదిరించిన వీర వనిత మహిళ చాకలి ఐలమ్మ గారు అని కొనియాడారు అలాగే వైస్ చైర్మన్ కర్రి స్వామి ఐలమ్మ గారు గొప్ప సాయుధ పోరాట యోధురాలు అని చెప్పడం జరిగింది అలాగే కార్యక్రమంలో కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు

# పైసలు కావాలంటే బిక్షం ఎత్తి ఇస్తాం సారూ...

## - వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన మాజీరేషన్ డీలర్లు
## - కలెక్టర్ , ఆర్డీవో రావాలంటూ నినాదాలు
## - మా షాపులు మాకే ఇప్పియ్యండి
## - ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో షాపులు నిర్వహించాం
## - కరోనా సమయంలో కూడా సేవలందించాం



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 26, లి(నిజం చెపుతాం)పట్టణంలో సాయి నగర్ లోని వాటర్ ట్యాంక్ ఎక్కి, పెట్రోల్ బాటిల్లు పట్టుకొని మాజీ రేషన్ డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. నిరసనతో పాటు కలెక్టర్, ఆర్డీవో రావాలంటూ నినాదాలు చేస్తూ, తమకు న్యాయం చేయాలని పట్టుబట్టారు. అందులో ఓ మహిళ మాజీ రేషన్ డీలర్ మాట్లాడుతూ "సార్ మీకు డబ్బులు కావాలంటే బిక్ష మెత్తైన డబ్బులు ఇస్తాం " కానీ మా జీవనాధారమైన షాప్ లు మాత్రం మాకు ఇవ్వండి అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. డీలర్లు గా దాదాపు ఒక్కొక్కరు 12 సంవత్సరాల నుంచి కొనసాగుతున్నమని , వాటి పైనే కుటుంబాలు జీవనం సాగుతున్నాయని అకారణంగా మమల్ని తీసివేయడం దారుణమని, కరోనా కష్ట కాలం లో కూడా సేవలు అందించామని, ఇకనైనా మా రేషన్ షాప్ లు మాకు ఇవ్వాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వారిని బుజ్జగించే ప్రయత్నాలు సాగాయి. అయినను మాజీ రేషన్ డీలర్లు వినకుండా , అక్రమంగా నియమించిన రేషన్ షాప్ లో భర్తీని వెంటనే రద్దు చేసి,తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మహిళలను , విద్యార్థినులను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

## - మహిళల, బాలికల రక్షణ కొరకే జిల్లా షీ టీమ్
## - అదనపు ఎస్పీ చంద్రయ్య



సిరిసిల్ల, సెప్టెంబర్ 26(నిజం చెపుతాం)మహిళలను,బాలికలను, విద్యార్థినులను వేధిస్తున్న 22 మంది ఆకతాయిలకు కౌన్సెలింగ్ గురువారం రోజున నిర్వహించారు జిల్లా ఎస్పీ అఖిల్ మహాన్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం రోజున జిల్లాలో గత మూడు నెలల వ్యవధిలో వివిధ సందర్భాల్లో మహిళలను,బాలికలను,విద్యార్థినులను వేధిస్తున్న 22 మంది ఆకతాయిలకు అదనపు ఎస్పీ చంద్రయ్య కౌన్సిలింగ్ నిర్వహించారుఈ సంవత్సరంలో ఇప్పటి వరకు మహిళలను,బాలికలను,విద్యార్థినులకు వేధిస్తున్న పోకిరీలపై 37 కేసులు, 40 పెట్టి కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు.పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు జిల్లా వ్యాప్తంగా షి టీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలను ,విద్యార్థినుల వేధించిన, వెంబడించిన సామాజిక మధ్యమాల ద్వారా వేధించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా జిల్లా షీ టీమ్ ని సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు షీ టీమ్ నంబర్ 87126 56425 డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అదనపు ఎస్పీ గారు తెలిపారు.అదనపు ఎస్పీ గారి వెంట షీ టీమ్ ఏ. ఎస్.ఐ ప్రమీల, మహిళ కానిస్టేబుల్ ప్రియాంక ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవాలి

## - అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్.



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26నెల 28.09.2024 తేదీన వనపర్తి జిల్లా కోర్ట్,ఆత్మకూర్ కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసుల పై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ గారు సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు కాబట్టి రాజీ మార్గమే రాజ మార్గమని వారికి అర్థమయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్స్ మరియు కోర్ట్ కానిస్టేబుళ్లు మరియు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. జాతీయ లోక్ అదాలత్ లో సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్ ఆవరణలో ఈ నెల 28.09.2024 నాడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహింపబడుతుందని అన్నారు.కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ గారు సూచించారు.

# యువత విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తా



## - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, అదనపు కలక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు సాంస్కృతిక, జానపద నృత్యం, జానపద గీతాపన, వ్యాస రచన, చిత్రలేఖనం, ఉపన్యాస, కవిత్వం వంటి రంగాల్లో పోటీలు నిర్వహించి మొదటి, ద్వితీయ స్థానంలో వచ్చిన కళాకారులకు బహుమతులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం.ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు వీర నారి చాకలి ఐలమ్మ జయంతి ఉన్నదని మహిళలు ఆమెను స్ఫూర్తి గా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాలలో సైతం రాణించాలని సూచించారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇప్పుడు ఉన్న ఇండోర్ స్టేడియాన్ని రెనోవేశన్ చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు.విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉన్నారని, పోటీని తట్టుకొని విజయాన్ని అందుకునే విధంగా జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకొనే కాకుండా క్రీడలు, సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెర్ కార్యక్రమాలను తిలకించారు.జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారం, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి అంజయ్య, పి.ఈ.టి. సురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా సీనియర్ కళాకారుడు దప్పు స్వామి విద్యార్థులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని పంపిణీ చేసిన కూరగాయల రవి



(నిజం న్యూస్) వనపర్తి మండలం సెప్టెంబర్ 26 వల్లభ నగర్ 33వ వార్డులో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి సారథ్యంలో వనపర్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తూడి మెగా రెడ్డి ఎమ్మెల్యే సౌజన్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల రవి ఇంటింటికి తిరిగి చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

# బీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరించిన బీసీ సంఘంల నాయకులు



కల్వకుర్తి సెప్టెంబర్ 26 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 28/09/2024, శనివారం రోజున కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం, ఎమ్మార్వో కార్యాలయం ముందు బిసి సమగ్ర కులగనన, స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు డిమాండ్ చేస్తూ మహా ధర్నా కార్యక్రమం చేపట్టనున్న ధర్నా పోస్టర్ని కల్వకుర్తి పట్టణానికి చెందిన పలువురు బీసీ సంఘాల నాయకులు చేతుల మీదుగా పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిసి మహాసభ అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, సింగం విజయ్ గౌడ్, పెద్దయ్య యాదవ్ , ఎముక జంగయ్య,గంగాధర్, దారమోని గణేష్, బన్నె శ్రీధర్ ,చిత్తాపురం అనిల్, గిరి నాయక్,భీమయ్య గౌడ్, శేఖర్ గౌడ్, రవి యాదవ్, రాజు ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత

## - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నా రెడ్డి.



(నిజం న్యూస్ )వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్26చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళుల్పించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నా రెడ్డి మాట్లాడుతూ నిజాం సర్కారు కాలం లో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకొని పండించిన పంటకు అన్యాయంగా శిస్తు అని చెప్పి దోచుకువెళుతుంటే మహిళ అయినప్పటికీని వెరవకుండా అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమె తో పాటు చుట్టూపక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఒక ఉద్యమమే నడిపిందని గుర్తు చేశారు. అందుకే ఆమెను వీర నారి ఐలమ్మ అని పిలుచుకుంటాము అన్నారు. ఆ కాలంలో లోనే ఎందరికో ఆదర్శమూర్తి అయి ఉద్యమాలు చేసిందన్నారు.ఎలాంటి సౌకర్యాలు లేని ఆ రోజుల్లో ఉద్యమకారులను ఒక్క తాటిపైకి తెచ్చి దేశముఖ్ లకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీర నారి చాకలి ఐలమ్మ కు జయంతి ఉత్సవాలు, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బి.సి. సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి బి. సుబ్బారెడ్డి రాచల యుగందర్ గౌడ్ బి.సి పొలిటికల్ జేఏసీ చైర్మెన్, కోళ్ళ వెంకటేష్ దళిత నాయకులు, రజక సంఘ నాయకులుతెనేటి.ఆంజనేయులు, శ్రీనివాసులు,మహేష్ కుమార్, రవి,శ్రీనివాసులు,కొండన్న,తిరుమలేష్భీముడు, శ్యాంమ్ కుమార్, ,శ్రీను ఆర్మీ చంద్రమౌళి, కలెక్టరేట్ సి బ్బంది తదితరులు నివాళులు అర్పించారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండల కేంద్రం లోని చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఐలమ్మ చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించడం జరిగింది.బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ .నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి చాకలి ఐలమ్మ.ఇక ముందు కూడా ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల పక్షాన పోరాడుతాం అన్నారు.కార్యక్రమం అనంతరం జయంతి సందర్భంగా మిఠాలు, పళ్ళు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య , బీజేపీ నాయకులు శాంతకుమారి యాదయ్య , కిసాన్ మోర్చా నాయకులు పద్మ గణేష్ , యాదయ్య, కృష్ణ , యువమోర్చ నాయకులు కిరణ్, మహేష్, శ్రవణ్, తరుణ్, రవి, రాజు, రవీందర్, సంతోష్, మల్లి కార్జున్, వీరేష్ , గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## 28న జాతీయ లోక్ అదాలత్ ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి



రామగుండం సెప్టెంబర్ 26 ,నిజం న్యూస్. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుంది.రాజీమార్గమే రాజామార్గం:పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, రాజీమార్గం రాజమార్గమని, కక్షకారుణ్యాలతో ఏమీ సాధించలేమని,రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి అన్నారు.ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు.ఈ నెల 28వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు.రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు,ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ,టెలిఫోన్ రికవరీ కేసులు,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ కేసులో,ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు.రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని,డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు.జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు,పోలీస్ సిబ్బంది రాజీపడ్డ దగిన కేసులను లను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు.లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## డివిజన్ పరిధి జాన్ పాకలో పర్యటించిన కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్



వరంగల్ ప్రతినిధి సెప్టెంబర్ 26 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16 డివిజన్ పరిధి జాన్ పాకలో శానిటేషన్ పనులు మరియు వాటర్ సప్లై మరియు స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమా మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా పెరుగుతున్న సీజన్లు వ్యాధులు ఇంట్లో నిలువ ఉన్న నీటిని నిల్వ ఉండకుండా వెంట వెంటనే పారబోయాలని దోమలు ఈగలు పెరగకుండా చూసుకోవాలి అన్నారు మున్సిపల్ అర్బన్ మలేరియా సిబ్బందితో మేము కూడా మురుగు కాలువలలో మరియు నీటి కుంటలలో ఆయిల్ బాల్స్ మరియు స్ప్రేలు చేపించడం జరుగుతుంది అన్నారు సప్లై లో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటర్ లైన్ మేన్లకు తెలిపారు శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. జాన్ పాకలో ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలి అని వెంటనే అధికారులతో మాట్లాడి ఈ పని అయిన జాన్పాక గ్రామ ప్రజలకు దగ్గర ఉండి ఎల్లవేళలా పనులు చేస్తానని కార్పొరేటర్ సంకరి మనిషా శివకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎండి హరీష్ గాడుదుల రాజు బోనాల రమేష్ నందిం ఎండి జమీల్ బుల్లెట్ వెంకన్న రాజు మున్సిపాల్ వాటర్ మెన్ నవీన్ అర్బన్ మలేరియా సిబ్బంది మున్సిపల్ జవాన్ రాజేష్ మరియు సిబ్బంది స్థానిక మహిళలు యువకులు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



రామగుండం సెప్టెంబర్ 26, నిజం న్యూస్. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ అన్నారు.తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపిఎస్, (ఐజి )అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు.ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,సురేంద్ర,ఇన్స్పెక్టర్ లు రవీందర్,అజయ్ బాబు,ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్,వామన మూర్తి,సంపత్,సీపీఓ సిబ్బంది,వివిధ వింగ్స్ సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



రామగుండం సెప్టెంబర్ 26,నిజం న్యూస్. ఆర్ ఎఫ్ సి ఎల్ మేనేజ్మెంట్ కు కాంగ్రెస్ పార్టీ నోటీస్. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,ఇక్కడ పని చేస్తున్నటువంటి స్థానికేతరులను వెంటనే తీసేసి స్థానిక రామగుండం నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని,ఆర్ ఎఫ్ సి ఎల్ సిజిఎం ఉదయ్ రాజన్ హంసన్ కు డిమాండ్ నోటీస్ అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో...నగర మేయర్ బంగి అనిల్ కుమార్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,ముస్తఫా, పెద్దల్లి ప్రకాష్,గట్ల రమేష్,పాత పెల్లి ఎల్లయ్య,మారలే రాజు రెడ్డి, దులికట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: భూమి కోసం.. భుక్తి కోసం.. బానిస సంకెళ్ల విముక్తి కోసం జరిగిన పోరాటంలో నిప్పుకణికగా నిలిచి ఆడది అబల కాదు సబల అని నిరూపించిన వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ 129వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనలో మగ్గుతున్న తెలంగాణలో తొలి భూ పోరాటానికి, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి చాకలి ఐలమ్మ గారని అన్నారు. దొరల దాష్టీకానికి ఎదురుతిరిగి తన పంట గింజలు రక్షించడమే కాకుండా, నాటి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ సాయుధ పోరాటంలో తనకంటూ ఓ ప్రత్యేకస్థానాన్నిసంపాదించుకున్న పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచాయన్నారు. ఆమె తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటి చెప్పాయని పేర్కొన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పునికి పుచ్చుకుని ప్రతీ ఒక్కరూ ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, బిసి సంఘ నాయకులు, సభ్యులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీ కి ఎదురొడ్డి నిలిచిన, వీరనారి చాకలి ఐలమ్మ...

### - ముఖ్య అతిథులుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్. అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26, (నిజం న్యూస్)శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ కొనియాడారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం రెవెన్యు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు.ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన న వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు.భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా మన సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహస్వామి, మునిసిపల్ ఛైర్మెన్ డాక్టర్ పాల్వాయి రాం మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జీనుగు మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్, సి.పి.ఐ.ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ అజయ్ సారథి, నిమ్మల శ్రీనివాస్, కొలిపాక వెంకన్న, ఉప్పలయ్య, గోపాల్, మామిడాల సత్యనారాయణ, చాగంటి కిషన్,రజక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మంగపేట,సెప్టెంబర్,26 (నిజం న్యూస్) మంగపేట రజక సంఘం మండల అధ్యక్షుడు నూతలకంటి రాజు ఆధ్వర్యంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం దొరల దేశముఖ్ ల గడీల దౌర్జన్యం, అన్యాయాలను దోపిడీలను, గుత్తాదారుల పెట్టుబడి సామ్రాజ్యావాదాన్ని ఎదిరించి పోరాడిన వీర వనిత (చిట్యాల) చాకలి ఐల్లమ్మ 129 జయంతి వేడుకలు గురువారం రోజున మంగపేట మండలములోని తెలంగాణా సెంటర్ వద్దా మండల రజక సంఘం అధ్యక్షుడు నూతులకంటి రాజు మహిళా అధ్యక్షురాలు పున్నం నాగలక్ష్మి కేక్ కట్ చేసి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపగా ఈ కార్యక్రమంలో నూతులకంటి రాధిక రాచకొండ భారతమ్మ కొండపర్తి రమ వేల్పుల స్వరూప సౌజన్య మానస గట్టికొప్పుల కాంతమ్మ.మంగపేట గ్రామ అధ్యక్షుడు తాటి రమణ. చల్లగురుగుల తిరుపతి. పుణ్యం వెంకటేశ్వర్లు. నూతులకంటి శ్రీను .ఈశ్వర్ చందు.రాము. మల్లేశ్ . కృష్ణ.రమేష్ .నరేష్. రాచకొండ గణేష్. నారాయణ.రాములు లోంక వెంకటేష్.రాజు.కొప్పెర్ల పవన్.సత్యం వేల్పుల రమేష్.సురేష్ బొడ్డు వీరన్న.రేబల్ల శ్రీను పుణ్యం భాస్కర్ కుదురుపాక చిట్టిబాబు పరికరాల శంకర్ పాల్గొన్నారు.

## జీతాల కోసం ఉద్యోగుల పడిగాపులు..

### - పండుగకు పస్తులేన, వేతనాలు రాక పశు వైద్య వాహన ఉద్యోగుల వేదన.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మాకు జీతాలు ఇవ్వండి మహాప్రభో అని జీతాలు రాని సంచార వైద్యులు, వాహన సిబ్బంది వేడుకుంటున్నారు. గురువారం సంచార పశు వైద్యురాలు డాక్టర్ అనూష మాట్లాడుతూ పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్నవైద్యులు ,సిబ్బందికి కొన్ని నెలలుగా వేతనాలు అదకఇబ్బందులుపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం 2017 లో పశువులకు వైద్య సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో గ్రామాల్లో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి. ప్రభుత్వం గత ఏడాది 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది ఉన్న మందులతో సిబ్బంది పశు వులకు వైద్య సేవలు అందిస్తున్నాము. సిబ్బందికి సకాలంలో వేతనాలు అందడం లేదు. 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరత నివారించి సిబ్బందికి సక్రమంగా వేతనాలు చెల్లించాలని మేము కోరుచున్నాము. 2017 వ సంవత్సరం నుండి ఇంతవరకు ఎలాంటి ఇంక్రిమెంట్లు కూడా ఇవ్వలేదని, సమాన పనికి సమాన జీతం ఇవ్వాలని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా మాకు ఎలాంటి నిధులు కేటాయించలేదని వారు కోరారు.తక్షణమే కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న మా వేతనాలను విడుదల చేసి మమ్మల్నిఆదుకోవాలని ,లేదంటే విధులను బహిష్కరించి స్ట్రైక్ చేస్తామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.వీరితో పాటు పారవేట్ ధనుంజయ్ కెప్టెన్ రవితేజ, హెల్పర్ శ్యామ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు

ఏటూరునాగారం సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూమి కోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ 129 వ జయంతి వేడుకలు ఏటూరునాగారం మండల కేంద్రంలోని రజక వాడలో రజకులంతా ఏకమై ఘనంగా నిర్వహించారు. మొదటగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కొబ్బరికాయలు కొట్టి తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం చేత కొడవలి పట్టి కొంగు నడుము చుట్టి దొరల గుండెల్లో గుబులు పుట్టించి వీర వనిత చిట్యాల ఐలమ్మ చేసిన సాయుధ పోరాటాన్ని స్మరించుకున్నారు.అనంతరం మిఠాయిలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పర్వతాల ఎల్లయ్య, పర్వతాల కుమారస్వామి, పర్వతాల అశోక్, పర్వతాల రమేష్, కుదురుపాక రాజేశ్, కుదురుపాక ప్రవీణ్,పర్వతాల రాజ్ కుమార్,వడ్డేపల్లి హరీష్, కుమ్మరికుంట్ల సతీష్, పర్వతాల బిక్షపతి, పర్వతాల నర్సింహులు, పర్వతాల ఎల్లయ్య, మడిగిల నరేష్,పర్వతాల విష్ణు, పర్వతాల మిధ్వన్ సాయి, పర్వతాల సంతోష్, వడ్డేపల్లి వెంకటేశ్వర్లు,పర్వతాల చిన్న రాంబాబు, పర్వతాల పెద్దోడు,కుదురుపాక గిరిబాబు,పర్వతాల తేజ, పర్వతాల రవి, గాదె వెంకటేశ్వర్లు లక్ష్మి, ఉషారాణి, మమతా,ధనలక్ష్మి,సుష్మిత,దివ్య, కొమురమ్మ, ప్రమీల, జానకి,రోజా,పద్మ,సరితా, మాధవి,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ కు నేషన్ బిల్డర్ అవార్డు



ఏటూరునాగారం సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ రోటరి క్లబ్, హనుమకొండ వారిచే నేషన్ బిల్డర్ అవార్డు అందుకున్నారు. హనుమకొండ భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హనుమకొండ కు చెందిన వివిధ జిల్లాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను పలువురిని గుర్తించి నేషన్ బిల్డర్ అవార్డుతో సత్కరించడం జరిగింది. గజ్జెల సుమన్ హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, రంగంపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ అవార్డును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎస్వీస్ విద్యా సంస్థల చైర్మన్ తిరుమల రావు , రోటరీ క్లబ్-హనుమకొండ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి చే అందుకోవడం జరిగింది. గజ్జెల సుమన్ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తూనే, విద్యార్థులకు అనేక మెలకువలను నేర్పిస్తూ పాఠశాలకు దాతల సహకారంతో అనేక వస్తువులను సమకూర్చడం జరిగింది. అంతేకాక 18 సార్లు రక్తదానం చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులుఅభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ హనుమకొండ ప్రధాన కార్యదర్శి కె.ప్రవీణ్ కుమార్ , కోశాధికారి ఏ.విజయ్ కుమార్ ,రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు.

ఏటూరునాగారం సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కాకులమర్రి.లక్ష్మీనరసింహారావు ఆదేశం మేరకు వారు అందించిన ఆర్థిక సహాయాన్ని గోగుపల్లిగ్రామంలోయాలంరాంబాబు కుటుంబ సభ్యులైన తల్లి మరియు భార్యా పిల్లలకు 21,000 రూపాయల నగదు 1,ఒక క్వింటా బియ్యాన్ని ఏటూరునాగారం మండల కమిటీ అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్ మండల కమిటీ ఆధ్వర్యంలో కాకుల.మర్రి ప్రదీప్ రావుతో కలిసి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు.గడదాసు సునీల్ కుమార్,. తాడూరి రఘు,దన్నపునేని. కిరణ్,కాకులమర్రి భాస్కర్ బాబు,కుమ్మరి.చంద్రబాబు, శివాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఏనుగుల మహేష్,వావిలాల.ముత్తయ్య,జాడిబోజారావు,కాళ్ళ.రామకృష్ణ,షాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు,మాదరి.రాంబాబు,ఖలీల్,ముస్తఫా, రాజు యాదవ్,బాసాని శేఖర్,నాగ సాగర్,దడిగల.లక్ష్మణ్,వావిలాల,కిషోర్,పెంచికల.లక్ష్మినారాయణ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనుకుల సదన్న, రావుల.జగన్,రావుల.సుమన్,ఈసం.సారయ్య,దొడ్డి.హరీష్,మిట్టకంటి.సమిరెడ్డి,తమ్మల.రాంరెడ్డి,కనుకుల.వెంకన్న,గుడుకుంట్ల.భీమయ్య,ఏనుగుల.ఐలయ్య,మాదరి.అశోక్,బత్తుల.సుమన్,ఏనుగుల. రమేష్ దొడ్డి నరేష్ బీరెడ్డి నర్సింహా రెడ్డి దాసరిరాజు,ఆడెపు.వెంకటేష్,దాసరి.రాజు,అడెపు. వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నియమ నిబంధనలు పాటించని వారీపై చర్యలు తప్పవు



### -ఏడిఏ శ్రీనివాస్ రావు.

బయ్యారం:సెప్టెంబర్. 26.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలోని ఎరువుల పురుగుమందుల షాపులలో డీలర్ల అందరికీ మహబూబాబాద్ ఏ డి ఏ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం బయ్యారం మండలం వ్యవసాయ అధికారి బి. రాంజీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఏడిఏ మాట్లాడుతూ పురుగుమందుల షాపు యజమానులందరికీ తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఫెర్టిలైజర్ కంట్రోల్ యాక్ట్ ప్రకారం ఎరువులు పురుగుమందుల షాపు వారు నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. ప్రతి షాపులలో లైసెన్సు డిస్ప్లే చేయాలని రిజిస్టర్లను మైంటైన్ చేయాలని స్టాక్ బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని ధరల పట్టికలను సూచించే విధంగా పెట్టుకోవాలని బిల్ బుక్, ఇన్వాయిస్ బిల్ బుక్ లను సరిగ్గా మెయింటైన్ చేయాలని ప్రతి రైతుకు ఆధార్ కార్డు మిషన్ లో తగు వివరాలను నమోదు చేసే విధంగా తెలిపారు.గోడౌన్లలో సేల్ పాయింట్లలో స్టాక్ ఈ పాయింట్ మిషన్ లో సరిగ్గా ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు.పురుగుమందుల అమ్మకాలు విషయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. నియమ నిబంధనలు పాటించని వారిపై చట్ట రిత్యా చర్యలుంటాయని హెచ్చరించారు.

# స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొనాలి

**- పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలి.**
**- మొక్కలను నాటాలి.**
**- విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందాలి.**
**- అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్దివాకరటి.ఎస్.అన్నారు. గురువారం ములుగు మండలంలోని మల్లంపల్లి పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద నిర్వహించిన ఇండోర్ గేమ్స్ చెస్ క్యారమ్స్ పోటీలలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు. విద్యార్థులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత పెట్టుకోవాలని ఆన్నారు. ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ





దిశగా చదువు సాగించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం అందిస్తున్న తీరును అడిగి విద్యార్దులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన జరగాలని సూచించారు.అంతకుముందు మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్నమార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలం ను, అనంతరం జంగలపల్లిలోని మార్కెట్ స్థలంను, పశువుల సంత స్థలంను జిల్లా కలెక్టర్ సందర్శించారు.అక్కడ ఉన్న షేడ్ లను ఉపయోగంలోకి తీసుకొని రావాలని సూచించారు. రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్మకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ నిర్మిచుటకు ఎన్ని షేడ్స్ అవసరం ఉన్నవి ప్రతిపాదనలు సమర్పించాలని, వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, మార్కెట్ పశువుల సంత స్థలంలలో మొర్రం వేయించి చదును చేసి, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, పాఠశాల హెచ్ఎం తిరుపతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఏపీఓ రాజి, ఎస్ బి ఎం జిల్లా కోఆర్డినేటర్ షర్పున్నీషా, పంచాయతీ కార్యదర్శి రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యగారిపల్లిలో చాకలి ఐలమ్మ జయంతి

కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,26: కురవి మండలం అయ్యగారిపల్లిలోని ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.భూమి,భుక్తి,వెట్టి చాకిరీ విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటానికి విప్లవ కణం రగిల్చిన వీరనారి మన చాకలి ఐలమ్మ అంటూ గ్రామ మహిళలు మాట్లాడారు.అలాగే పంచాయితీ సెక్రటరీ రాము మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వీర వనిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో హైమా,మద్దినాల పద్మ, పొన్నెబోయిన ఉపేంద్ర,యలేంద్ర,నలమాస శ్రుతి,అక్కినపల్లి మహేష్,గోళ్ళమూడి శ్రీనివాస్,తాడబోయిన వీరన్న,బుడిగె కిరణ్,వడ్లకొండ రాములు,వెంకన్న,అనిల్ కుమార్ యాదవ్ దేశ్ ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 26: తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరుపుకునే పండుగ, బంజార,లంబాడీల సంస్కృతి సాంప్రదాయాన్ని చాటి చెప్పే ముఖ్యమైన తీజ్ పండుగ సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కుందూరుపల్లి గ్రామంలో లంబాడీ, బంజార సోదరీ,సోదరులు ఎంతో ఘనంగా జరుపుకుంటున్న తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, వారి వెంట భూపాలపల్లి పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, కౌన్సిలర్ సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, బెడల పోషయ్య తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26,( నిజం న్యూస్) మోదుగుల గూడెం ఉన్నత పాఠశాలలో పది సంవత్సరాలకు పైగా ఆఫీస్ సభార్డినేట్ గా పనిచేసి ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన షేక్ గౌసుద్దీన్ కుటుంబానికి మోదుగుల గూడెం కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ చారి మాట్లాడుతూ. షేక్ గౌసుద్దిన్ మన మధ్య లేకపోవడం బాధాకరం అని తన పనితనం తో ప్రవర్తనతో అందరి మనస్సులలో స్థానం సంపాదించుకున్నాడు అని సున్నిత మనస్కుడు గా ఆజాత శత్రువు గా అందరి మన్ననలు పొందిన గౌసిద్దీన్ అకాల మరణం తీరని లోటు అన్నారు. కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులు మాట్లాడుతూ, గౌసుద్దీన్ లాంటి ఆత్మియుడిని కోల్పోవడం బాధాకరం అని. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేసారు. ఈ సందర్భంగా గౌసుద్దీన్ కుటుంబానికి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుల తరపున 25000/- ఇరవై అయిదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేశారు.. ఇంకా ఈ కార్యక్రమం లో. కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ ఓదెల శివ కుమార్. ఉపాధ్యాయులు గుండ్ల విజయ్ కుమార్, గుగులోత్ వెంకన్న, బి. శ్రీనివాస్, హెూంజీ, విజయ లక్ష్మి, జె. మహిపాల్, సి.హెచ్. శ్రీనివాస్, జి. గోపి, మనోజ్ భూపతి, శ్రీనివాస్ నాయుడు, సరిత, శైలజ, రయేజ బేగం, లక్ష్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ కు నేషన్ బిల్డర్ అవార్డు




మంగపేట,సెప్టెంబర్,26 (నిజం న్యూస్) ఏటూరునాగారంకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ రోటరి క్లబ్, హనుమకొండ వారిచే నేషన్ బిల్డర్ అవార్డు అందుకున్నారు. హనుమకొండ భీమారంలోని ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వారి స్కిల్ స్టార్క్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా హనుమకొండ కు చెందిన వివిధ జిల్లాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను పలువురిని గుర్తించి నేషన్ బిల్డర్ అవార్డుతో సత్కరించడం జరిగింది. గజ్జెల సుమన్ హనుమకొండలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, రంగంపేటలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ అవార్డును వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎస్వీస్ విద్యా సంస్థల చైర్మన్ తిరుమల రావు , రోటరీ క్లబ్- హనుమకొండ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి గార్లచే అందుకోవడం జరిగింది. గజ్జెల సుమన్ పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్య అందిస్తూనే, విద్యార్థులకు అనేక మెలకువలను నేర్పిస్తూ పాఠశాలకు దాతల సహకారంతో అనేక వస్తువులను సమకూర్చడం జరిగింది. అంతేకాక 18 సార్లు రక్తదానం చేయడంతో పాటు అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా గజ్జెల సుమన్ ను పలువురు మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ హనుమకొండ ప్రధాన కార్యదర్శి కె.ప్రవీణ్ కుమార్ , కోశాధికారి ఏ.విజయ్ కుమార్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల తుఫాను బాధితులకు గార్ల ఆర్ఎంపీ డాక్టర్ల సహాయార్థం




గార్ల, సెప్టెంబర్ 26, నిజం న్యూస్:- భారీ వర్షాల కారణంగా మహబూబాద్ జిల్లా నెల్లికుదురు మండలం రావిరాల గ్రామం లో అర్ధరాత్రి 12 గంటల సమయంలో చెరువులు కుంటలు తెగి భారీ వరద ఊరు మీదకు రావడం వలన ఆ గ్రామ బీసీ కాలనీలోని ఎస్సీ కాలనీలో పశువులు గొర్రెలు మేకలు వరదకు కొట్టుకొని పోయి అనేక ఇబ్బందులు పడినారు. ఇంట్లోని వస్తువులన్నీ కొట్టుకొని కూడా పోయినాయి. ఆ కాలనీవాసులు నిరాశ్రయులు కావడం జరిగింది. దీనికి గార్ల మండలంలోని ఆర్ఎంపీ వైద్యులు మానవతా దృష్టితో వారికి తోచిన సహాయం చేయాలని నిర్ణయించుకొని సెప్టెంబర్ 26న సహాయార్థం కొరకు వంట సామాగ్రిని కొనుగోలు చేసి సంఘం జిల్లా అధ్యక్షులు గౌరోజు రవీంద్ర చారి ఆధ్వర్యంలో గోళ్ళ మాధవరావు అధ్యక్షతన అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు శేషగిరి కొండలరావు జిలాని కొల్లి వెంకటేశ్వర్లు శ్రీధర్ బాపనయ్య కోట శ్రీనివాస్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



ఏటూరునాగారం సెప్టెంబర్26 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:వచ్చే నెల 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. కోరారు.గురువారం కలెక్టర్ తన ఛాంబర్లో వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ దివాకర టి . ఎస్. ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని వృద్ధాశ్రమాల్లో వయోవృద్ధులకు ఆటల పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తున్నామని, వృద్ధులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని మానసిక ఉల్లాసం పొందాలని సూచించారు. వయోవృద్ధుల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, గ్రాండ్ పేరెంట్స్ డే, వాక్ థాన్ కార్యక్రమాల్లో వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, ఇన్చార్జి శిరీష, వయోవృద్ధుల సంక్షేమ సంఘాల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సహచర ఉద్యోగికి చేయూత



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,26: తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కార్మికుడు కూరపాటి వెంకటరత్నం కి ప్రమాదవశాత్తూ విధి నిర్వహణలో తన రెండు కాళ్ళను పోగొట్టుకున్నాడు.తోటి మిత్రులు అతనికి అత్యవసరంగా ఉపయోగపడే వీల్ చైర్ ని కురవి కి చెందిన యువకుడు ఇన్స్టాగ్రామ్ గంగరబోయిన రఘు కి సమాచారం అందించి, అతని ద్వారా తోటి సహచర మిత్రునికి వీల్ చైర్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏజిఎం సతీష్,సీనియర్ ఇంజనీర్ సందీప్, సూపర్వైజర్ తిరుమల రెడ్డి,శ్రీకాంత్,రాము,సంతోష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం




డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 26 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలోని జడ్పీహెచ్ఎస్ మరిపెడలో ఇంగ్లీష్ సబ్జెక్టు యూపీ కాంప్లెక్స్ లెవెల్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అనంతరావు గారు అధ్యక్షత వహించారు. ఆయన ఉపాధ్యాయులకు సూచిస్తూ, విద్యార్థులకు ఆంగ్ల భాషపై పట్టు సాధించగలిగే విధంగా బోధన చేస్తే, వారు ప్రపంచంలో ఎక్కడైనా జీవించగలుగుతారని కొనియాడారు. ఈ సమావేశంలో స్టేట్ రిసోర్స్ పర్సన్గా బయగాని రామ్మోహన్, ఆంథోనీ డిసౌసా సమావేశంలో ఆంగ్ల బోధనలో మెళుకువలు, ప్రశ్నాపత్రాల తయారీ, మరియు నూతన ఉన్నతి, లక్ష్య ఆవిష్కృత బోధనా విధానాలపై భోజనం చేశారు. సమావేశంలో రిసోర్స్ పర్సన్ గుగులోతు మంగు, ఉపాధ్యాయులు దేవుల, లచ్చు, నెహ్రూ, లింగ నాయక్, రవి, మంగిలాల్, జైపాల్ రెడ్డి, శ్రీలత, సునీత తదితరులు చిన్నగూడూరు, నరసింహపేట మరియు మరిపెడ మండలాల నుండి హాజరయ్యారు.

## కత్తి వెంకన్నకు ఆర్థిక సహాయం...

**- మానవత్వానికి మరో పేరు,**
**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరావు...**
**- పేదలు అంటేనే అక్కున చేర్చుకునే గుణం ఉన్న వ్యక్తి..**



కురవి, నిజంచెపుతాం,సెప్టెంబర్ 26:గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తి వెంకన్న ను గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వరావు తన మానవత్వంతో ఎంతోమంది పేదలకు సహాయం చేసిన వ్యక్తిగా మండలంలోని సుపరిచితుడిగా పేరుగాంచిన ఎర్ర నాగేశ్వరావు 5000/ రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో మిరియాల లక్ష్మయ్య, బానోతు లక్ష్మణ్ నాయక్, అనబత్తుల వీరభద్రం, బెడద విశ్వనాథం దైద వీరయ్య, కామిండ్ల ఆనందం, బుక్క నాగరాజ్, చిన్నం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ నాయకులు. తరాల వీరన్న, కొత్త ఏకరాజ్, కంచం నాగరాజ్, గడిల వినోద్, బురుగుల కృష్ణ, రాజ్, ముద్దుల ప్రశాంత్ రెడ్డి, అల్లి వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

## కురవిలో పెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ షాపులపై మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఉక్కుపాదం



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్ 26: కురవి మండలంలోని శ్రీ సాయి పెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ ల పై ఇంకా పలు షాపులలో మండల అగ్రికల్చర్ అధికారి జి. నరసింహారావు ఉక్కుపాదం మోపారు.ఈ సందర్భంగా డీలర్లు తమ పురుగుల మందులు,ఎరువుల విత్తనముల లైసెన్సులను ప్రతి షాప్ ముందు ప్రదర్శించాలని ఆయన తెలిపారు.అదే కాకుండా ఎమ్మార్పీ ధరలతో కూడిన స్టాక్ వివరాలను షాప్ నందు నోటీస్ బోర్డులో ఉంచాలని ఆయన సూచించారు. రైతులందరికీ విధిగా కొన్న సరుకులు తప్పకుండా బిల్లులు ఇవ్వాలని హెచ్చరించారు.ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని,అధిక ధరలకు విక్రయాలు జరిగినట్లయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తో పాటు అధికారులు, షాపుల డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి బిటిఎఫ్ పక్షాన మెమోరండం సమర్పణ**



వేములవాడ, సెప్టెంబర్ 26(నిజం చెపుతాం)వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారిని బిటిఎఫ్ సంఘ పక్షాన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారికి శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ వారి దృష్టికి విద్యారంగ సమస్యలు ఉపాధ్యాయ సమస్యలను విన్నవించడం జరిగింది. ప్రభుత్వం చొరవ తీసుకొని ఎస్.జీ.టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని, 317 ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని, వర్క్ అడ్జస్ట్మెంట్ కింద ఉపాధ్యాయులకు సరైన గైడెన్స్ ద్వారా పరిష్కరించాలని, ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు ఉండకూడదని, వెబ్ కౌన్సెలింగ్ ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయాలని, నిరుద్యోగులకు వెంటనే డీఎస్సీ అమలు చేయాలని, పాఠశాలల్లో పని చేస్తున్న సిఆర్పిలను రెగ్యులరైజ్ చేయాలని, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం స్కేల్ వర్తింపజేయాలని, అనేక అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఇట్టి అంశాలను వారు సానుకూలంగా విని పరిష్కార మార్గానికి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న వారి వెన్నంటే ఉంటూ పరిష్కార మార్గం కోసం అనునిత్యం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

## విప్లవ ధృవతార చాకలి ఐలమ్మ



**- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ:**

తంగళ్లపల్లి, సెప్టెంబర్ 26, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగం గౌడ్, పెద్దూరి తిరుపతి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ టోనీ మాట్లాడుతూ, రజా కార్లను తరిమి కొట్టిన ధీరురాలు, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు చాకలి ఐలమ్మ అంటూ, వీరమాత చాకలి ఐలమ్మ పోరాటానికి ఆమె భూ సమస్యే వేదికైంది. తొలి భూ పోరాటానికి నాంది పలికిందనీ, ఆమె ధీర చరిత్ర ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా, విప్లవ ధృవ తారగా చాకలి ఐలమ్మ నిలిచింధని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా జిల్లా నాయకులు, మండల నాయకులు, మహిళ నాయకులు కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

# గట్టుకాడిపల్లి ఆలయన భజన బృందానికి 56000 వితరణ చేసిన మానాజీపేట మేఘరెడ్డి



(నిజం న్యూస్)వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 ఖిల్లా గణపురం మండలం గట్టుకా డిపల్లి గ్రామం వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతినెల ఏడవ తారీకు జరిగే ఆలయ వు ఃెపా త్స వా ల లో భాగంగా భజన బృందం అలరించే ఆటపాటలకు అవసరమయ్యేసంగీత వాయిద్యాలు అవసరం అని ఆలయ భజన బృందం కోరగా మానాజీపేట గ్రామానికి చెందిన మెగా రెడ్డి వెంటనే స్పందించి 56 వేల రూపాయలతో సంగీత వాయిద్యాలను ఇప్పించడం జరిగింది. ఆలయ భజన బృందం వాళ్లు మాట్లాడుతూ భజన చేయడం వల్ల మనుషులు భక్తి మార్గంలో నడుస్తారనితెలియజేశారు. భజన బృందం అలాగే గట్టుకాడిపల్లి ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజల తరుపున గట్టుకాడిపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్ మానాజీపేట మెగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి

### - రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి( ఎల్. ఎన్ రెడ్డి)







కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం ):-కడ్తాల్ మండల కేంద్రంలోని తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను గురువారం నాడు కడ్తాల్ మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వృద్ధులకు స్వీట్లు,పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి( ఎల్.ఎన్ రెడ్డి) మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు. 2022 సంవత్సరం నుండి తెలంగాణ ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. చాకలి ఐలమ్మ చరిత్రను పాఠ్య పుస్తకాలలో పొందుపరిచి, భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్,ఉప సర్పంచ్ రామకృష్ణ,మాజీ వార్డు సభ్యులు మహేష్ నాయకులు నరసింహ,బాల్ రాజు, కరుణాకర్, వెంకటేష్, కృష్ణయ్య,శేఖర్, మహేష్, వేణు, శ్రీశైలం,రాజేష్, సురేష్,టిల్లు,మల్లేష్,సుమన్,బాబులు,రాజు,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం ):తలకొండపల్లి మండలం పరిధిలోని పాతకోట తండా గ్రామంలో వర్షకాలం సీజనల్ వ్యాధులు గ్రామాలలో వ్యాపిస్తున్నాయి అని గ్రహించి ప్రజలందరూ బాగుండాలని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ కామినేని హాస్పిటల్ ఆధ్వర్యంలో 174 మందికి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ బిపి షుగర్ జలుబు దగ్గు వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల బారిన వారికి మందులు అందజేసీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అలివేలు జీర్య మాజి ఉప సర్పంచ్ పద్మ గురు సింగ్, గ్రామ అధ్యక్షుడు గోపి నాయక్, యూత్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, వార్డు మేంబర్ శ్రీను నాయక్, రవీందర్ నాయక్, తావుర్య నాయక్, రాజేష్ నాయక్, వెంకటేష్ నాయక్, ఉమ్ల నాయక్, తండా పెద్ద మనసులు దేశ్య నాయక్, పత్య నాయక్, కిషన్ నాయక్, ఆశ వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడి తహసీల్దారుగా ఎన్. సరస్వతి విధుల్లో చేరిక



( నిజం న్యూస్ ) పెద్దమందడి మండలం సెప్టెంబర్ 26 వనపర్తి జిల్లా పెద్దమందడి మండల తహసీల్దారుగా శ్రీమతి ఎన్. సరస్వతి గారు నేడు ఇంచార్జి తహసీల్దార్ జి.చక్రపాణి గారి నుండి బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తూ పదోన్నతిపై వచ్చిన నూతన తహసీల్దార్ గారికి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గారు మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది మరియు ప్రజా ప్రతినిధుల సహకారంతో మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని పేర్కొన్నారు.

# బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్ కుటుంబానికి జీవనోపాధి కల్పనకై రూ.43,000/- ఆర్థిక సహాయం



కల్వకుర్తి వెల్దండ ప్రతినిధి సిద్ధిక్ సెప్టెంబర్ 26 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం పరిధిలోని బండోనిపల్లి గ్రామానికి చెందినఏకుల అర్జున్ తండ్రి పేరు మల్లయ్య కుటుంబం గత కొంత కాలంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా ఉంటు వారికి జీవనోపాధి కల్పనకై తక్షణ సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ.43,000/-( నలభై మూడు వేల) రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూపేద ప్రజలకు అండగా ఎల్లపుడూ ఐక్యత ఫౌండేషన్ సేవలు అందుబాటులో ఉంటాయని,నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులతో పాటు బండోని పల్లి గ్రామస్తులు రవి,ఉపేందర్,నరేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నెలకొల్పనున్నన్నట్లు తెలిపిన జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 26 గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలక్టర్ అధ్యక్షతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ సమావేశమై జిల్లాలో ఎన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేయాలి, వాటిలో ఏ ఏ ప్రాంతాలను కలపాలి అనేది కమిటీలో చర్చించారు. వనపర్తి, కొత్తకోట,పెబ్బేరు కలిపి ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, ఆత్మకూరు, అమర్చింత కలిపి రెండో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మున్సిపల్ ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాలు, లే అవుట్ లు ఎక్కువగా ఏర్పడి అభివృద్ధి చెందనున్న రెవెన్యూ గ్రామాలను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కలపనున్నట్లు తెలిపారు.జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు.అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.పి. ఒ సురేష్, మున్సిపల్ కమిషనర్లు,టౌన్ ప్లానింగ్ అధికారి, డి.ఎల్.పి. ఒ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 26,( నిజం న్యూస్) భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక... తెలంగాణ ధీర వనిత, మహిళా లోకానికి స్ఫూర్తి,రామంతపూర్ రజక సంఘం దగ్గర వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు , బెజ్జం యాదగిరి, ఫైటర్ బాబు (నరసింహ ),బుర్ర నరసింహ, బుర్ర మహేందర్ రామంతపూర్ రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి రవి, మొగిలి లింగం, ప్రసాద్, అరుణ్ సాయి, యన్ చంద్రం, బుల్లెట్ అశోక్, లింగం, శ్రీనుతదితరులు పాల్గొన్నారు,

**ఊరుకొండ, నిజం చెబుతాం:** భూమికోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరి విముక్తి కోసం నియంతలపై శివంగిలా తిరగబడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని ఊరుకొండ తహసిల్దార్ రామ్ కోటి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఊరుకొండ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య నియోజకవర్గ కమిటీ ఇన్చార్జ మ్యాథరి కృష్ణయ్య, తెలంగాణ మాదిగల సంక్షేమ సంఘం జిల్లా ఇన్చార్జి గువ్వల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెత్తందారులపై ఆడ పులిలా తిరగబడి కారంపొడి రోకళ్లతో పోరాటం చేసిన మన తెలంగాణ ఆడబిడ్డ చాకలి ఐలమ్మ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది, కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

**వెల్గటూర్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం )** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న బడుగు బలహీన, కులవృత్తులకు సంబందించి విశ్వ కర్మ స్కీమ్ అప్లై చేసి అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. కాని బ్యాంకుకు వారి ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకుని వెళ్లగా సంబందించిన అధికారులు మాత్రం సిబిల్ స్కోర్ లేదనిచెప్పి ముప్పుతిప్పలు పెడుతున్నారు.మండలం లోని కప్పరావుపేట, శాఖపూర్, రాజక్కపల్లి గ్రామాలకు చెందిన విశ్వ కర్మ కుల వృత్తి పై ఇప్పటికి కొంతమంది సమీపంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి ఋణం తీసుకున్నారు. కాగా మిగతా సుమారు 20 మంది వారు తమ వృత్తులపై బ్యాంకు దగ్గరికి ఋణం కోసం వెళ్తే సదరు మేనేజర్ సహకరిచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్నీ పై అధికారి వద్దకు తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా కోరుతమాన్నారు. న్యాయం జరగకపోతే బ్యాంకు ఎదుట ధర్నా చేస్తామని అంటున్నారు. వారు ట్రైనింగ్ కోసం దాదాపు 100 మైళ్లకు పైగా వెళ్లి శిక్షణ పొందారు. చాలా వరకు డబ్బులు ఖర్చు చేశామన్నారు. కాని ఇప్పుడు ఎ అధికారులను కలిసి అడగగా వారు సిబిల్ లేకుంటే మేము ఎం చేయలేము అంటున్నారని బాధితులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పి ఎం విశ్వకర్మ అనేది ఫేక్ అని వారి ఆవేదన వ్యక్తం చేశారు



# చాకలి ఐలమ్మ 129వ జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26 ( నిజం న్యూస్) తెలంగాణ గడ్డపై భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం..... ఓ మగువా మీరు చూపిన తెగువ ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకం. గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ వీరవనితకు ఘన నివాళులర్పించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నగరపాలక మేయర్ తోటకూర అజయ్ యాదవ్, కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి పూలకండ్ల జంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ సిబ్బంది నివాళులర్పించారు.



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26,( నిజం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు ఐలమ్మ . బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి,ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ. ఇవ్వాళ ఆమె జయంతి సందర్భంగా ఆ మహనీయురాలిని స్మరించుకోవటం గొప్ప అవకాశం.ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ఆకాంక్షలకు అనుగుణంగానే బీఆర్ఎస్ పాలన సాగింది. బడుగులు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తూ ఐలమ్మను ఘనంగా స్మరించుకున్నాం. చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడ్డాక.. కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారు. పాలకుర్తి మార్కెట్ యార్డుకు ఐలమ్మ పేరు పెట్టారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు.ఐలమ్మ ఆకాంక్షలను నిత్యం ముందుకు తీసుకెళ్లటంలో బీఆర్ఎస్ ముందుంటుంది. పేదలు, బడుగుల కోసం పరితపించిన ఐలమ్మ ఆశయాలను కొనసాగించటమే ఆమెకు మనమిచ్చే ఘన నివాళి.

# వామ్మో... కుక్కలు..



లోకేశ్వరం, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) వీధి కుక్కలపై వారానికి ఒకసారి ఎక్కడో ఒకచోట ఏదో ఒక సంఘటన జరుగుతూనే వస్తోంది. పట్టనాలు గాని, గ్రామీణ ప్రాంతలు కాని ఎక్కడ చూసిన గుంపులు గుంపులుగా కనిపిస్తున్నాయి. అయినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.లోకేశ్వరం మండలంలోని బామ్ని కే గ్రామంలో కుక్కలు హల్ చల్ సృష్టిస్తున్నాయి. గుంపులుగా తిరుగుతూ ఇష్టం వచ్చిన వాటిపై గుంపుగా దాడి చేస్తున్నాయి. గొర్రెలు, మేకల మందలపై దాడి చేస్తున్నాయి. వాటికోసం రాత్రులలో మందల వద్దనే గొర్ల కాపరులు కాపలాగా పడుకుంటున్నారు. పెంచుకునే కుక్కల పైన దాడి చేస్తున్నాయని, కోళ్లను, గొర్రెల, మేకల పిల్లలను ఇంట్లోకి వచ్చి చంపి తినేస్తున్నాయని, పసి పిల్లలపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై తిరగాలంటేనే భయపడుతున్నామని అన్నారు. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అభయుడి సన్నిధిలో డీకే అరుణమ్మ పూజలు..

### -పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది అర్చకులు.

ఊరుకొండ, నిజం చెబుతాం:ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఊరుకొండ మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయానికి ఎంపీ డీకే అరుణ రావడంతో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది, అర్చకులు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ స్వామివారికి అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# సిబిల్ స్కోర్ పేరు తో ఎస్.బి. ఐ. బ్యాంకు నిర్లక్ష్యం



వెల్గటూర్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం ) కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న బడుగు బలహీన, కులవృత్తులకు సంబందించి విశ్వ కర్మ స్కీమ్ అప్లై చేసి అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ కూడా ఇవ్వడం జరిగింది. కాని బ్యాంకుకు వారి ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకుని వెళ్లగా సంబందించిన అధికారులు మాత్రం సిబిల్ స్కోర్ లేదనిచెప్పి ముప్పుతిప్పలు పెడుతున్నారు.మండలం లోని కప్పరావుపేట, శాఖపూర్, రాజక్కపల్లి గ్రామాలకు చెందిన విశ్వ కర్మ కుల వృత్తి పై ఇప్పటికి కొంతమంది సమీపంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుండి ఋణం తీసుకున్నారు. కాగా మిగతా సుమారు 20 మంది వారు తమ వృత్తులపై బ్యాంకు దగ్గరికి ఋణం కోసం వెళ్తే సదరు మేనేజర్ సహకరిచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్నీ పై అధికారి వద్దకు తీసుకువెళ్లి తమకు న్యాయం జరిగేలా కోరుతమాన్నారు. న్యాయం జరగకపోతే బ్యాంకు ఎదుట ధర్నా చేస్తామని అంటున్నారు. వారు ట్రైనింగ్ కోసం దాదాపు 100 మైళ్లకు పైగా వెళ్లి శిక్షణ పొందారు. చాలా వరకు డబ్బులు ఖర్చు చేశామన్నారు. కాని ఇప్పుడు ఎ అధికారులను కలిసి అడగగా వారు సిబిల్ లేకుంటే మేము ఎం చేయలేము అంటున్నారని బాధితులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పి ఎం విశ్వకర్మ అనేది ఫేక్ అని వారి ఆవేదన వ్యక్తం చేశారు

# "వావ్ వెల్ల బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఐ టి సి ఇంటిటివ్ " పరిశుభ్రత వ్యర్థాల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న పిర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26,( నిజం న్యూస్) గురువారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎం కన్వెన్షన్ హాల్ లో "వావ్ వెల్లబీయింగ్ అవుట్ అఫ్ వేస్ట్ ఐటీసీ ఇంటిటివ్ " వారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన పరిశుభ్రత,వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ తగ్గింపుపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు..ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇండ్లలో వెళ్లే తడి,పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేసేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.విద్యా ర్థులు పట్టుదల,శ్రద్ధతో చదువుల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.కమిషనర్ మాట్లాడుతూ "స్వచ్ఛత హీ సేవ" స్వచ్ఛ భారత్ మిషన్ నుండి స్ఫూర్తి పొంది,ప్రజల్లో పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ తగ్గింపుపై అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ అనంతరెడ్డి, సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి,స్కూల్స్ యజమాన్యం, విద్యార్థులు,వార్డ్ ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది,ఐటీసీ ఇంటిటివ్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ129 వ జయంతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26( నిజం న్యూస్ ) రామాంతపూర్ డివిజన్ రజక సంఘం అద్వర్యం లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ జయంతి సందర్బముగా విగ్రహనికి పూలమాలవేసి ఘన నివాళులు ఆర్పించారు మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని .గడీలపై గళమెత్తి భూపోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడారు. మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి ఐలమ్మ అని తెలిపారు ఈ కార్యక్రమం లో రజక సంఘం వారు .బొడ్డుపల్లి లింగయ్య ప్రెసిడెంట్ ,బొడ్డుపల్లి దానయ్య జనరల్ సెక్రటరి ,బొడ్డుపల్లి రవి ,కృష్ణ ,రాజేష్ ,భీమేష్ ,అనంద్ ,జిత్తు ,శంభులింగం ,శ్రీనివాస్, సాయి,విజయ్ కుమార్ బిఆర్ఎస్ నాయకులు సంపత్ రావు ,తుట్ నరసింహ ,సురం శంకర్ ,చాంద్ పాషా ,ప్రశాంత్ గౌడ్ ,మద్దూరి శ్రీనివాస్ ,సాగర్ ,సాలార్ , చేగురి శ్రీను ,టోనీ , లక్ష్మి కుర్న ,లక్ష్మి తదితరులు పాల్గోన్నారు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26,( నిజం న్యూస్ )** తెలంగాణ వీరనారి, సాయుధపోరాట యోధురాలు, పీడిత,తాడిత,ప్రజల మనిషి చాకలి ఐలమ్మ 129 వ జయంతి, వేడుకలను, రామంతపూర్ చిన్నచెరువు వద్ద రామాంతపూర్ రజకసంఘం అధ్వర్యలో నిర్వహించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి చాకలి ఐలమ్మకు పూలమాలవేసి, ఆమెను స్మరించుకోవడం జరిగింది. సంఘం పెద్దలు, నాయకులు,కార్యకర్తలు అందరూ పాల్గొనడం జరిగింది.,

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే

**- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పొట్రూ చేతుల మీదుగా అందజేత**

**- పాల్గొన్న మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,**

**- ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా నిలుస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే నీ - అభినందించిన జిల్లా కలెక్టర్, ఎంపీ ఈటల రాజేందర్,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 26,( నిజం న్యూస్)చిలుక నగర్ డివిజన్ కి చెందిన సత్యనారాయణ కుమార్తె బిట్ట కీర్తన కామినేని అకాడమీ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సెంటర్ ఎల్ బి నగర్ లో ఎంబీబీఎస్ 2 వ సంవత్సరం చదువుతుంది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 60,000/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అందజేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ సెప్టెంబర్ 26 బిచ్కుంద మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు పాల్గొన్నారు. ముందుగా వేదిక మీద ఏర్పాటుచేసిన ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి . నివాళులు అర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత సాకలి ఐలమ్మ అని ఆమె గొప్పతనాన్ని ప్రజలకు వివరించార

# సభ్యత్వం నమోదులో వేగం పెంచండి...

**- బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు టీ. యదీష్.**



మహేశ్వరం, సెప్టెంబర్ 26 నిజం,న్యూస్ ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు టి . యాదీష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డబిల్ గూడ గ్రామంలో బిజెపి జాతీయ నాయకులు సిద్ధార్థ్ శుక్లా, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెల్ల మహేందర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీ బిజెపి పార్టీ అని ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీతోనే అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. దేశ భవిష్యత్తుకు ప్రధాని నరేంద్ర మోడీనే దిక్సూచి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ పాపయ్య గౌడ్, రాష్ట్ర ఎస్టి మోర్చ అధికార ప్రతినిధి దేశ్య నాయక్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు మంత్రి ముత్యం , కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసాని వెంకటేష్, కాసాని శ్రీను, బీజేపీ జిల్లా కార్యదర్శి అయిల్ల యాదయ్య గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బాస్వ రఘు, గోవర్ధన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు, అలువల ఓం ప్రకాష్, అఖిల్ కుమార్,మండల బీజేవైఎం ప్రధాన కార్యదర్శి ఏకుల ప్రకాష్, విశ్వహిందూ పరిషత్ నాయకులు మండల రాజు, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షులు భగత్ బూత్ అధ్యక్షులు బత్తుల ఉపేందర్, బాబు, వెంకటేష్, పెంటయ్య,వెంకటేష్,రాజేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీ లో విస్తృతం గా పర్యటించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

**- అభివృద్ధి పనులతో కాలనీలలో సమస్యల పరిష్కారం,**

**- ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 26,( నిజం న్యూస్ )ఉప్పల్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలలో సమస్యలను పరిష్కరిస్తున్నట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లుగా చెప్పారు.గురువారం ఉప్పల్ డివిజన్లోని వెంకటేశ్వర కాలనీలో అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి కాలనీ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి,వెంకటేశ్వర కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి కాలనీలో ఎదుర్కొంటున్నా ప్రధాన సమస్యలు తీసుకువచ్చారు. కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ని కోరారు. దీంతోపాటు డ్రైనేజీ సమస్య కూడా తీవ్రంగా ఉందనే విషయాన్ని రజిత పరమేశ్వర్ రెడ్డి దృష్టికి వివరించారు.వెంకటేశ్వర కాలనీ, పద్మావతి కాలనీ ,సెవెన్ హిల్స్ కాలనీ లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి అతిత్వరలో 4కోట్ల నిధులతో పనులు ప్రారంభమవుతాయని రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారువెంకటేశ్వర కాలనీలో సిసి రోడ్డు తోపాటు, డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలను చేపట్టనున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ,వాటర్ వర్క్స్ మేనేజర్ రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు నరసింహ చారి,పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ,సల్ల ప్రభాకర్ రెడ్డి ,వెంకటేష్ గౌడ్ శ్రీకాంత్ , సోమయ్య రాజేందర్ రెడ్డి, నరహరి ,రాజు చారి , సురేష్ , రవీందర్ ,ఆర్కే గౌడ్ , సాయిలు , ముకుందం ,కృష్ణ నాయక్, రైల్వే శ్రీను ,నాయక్ కాలనీవాసులు పాల్గొన్నారు

# బీజేవైఎం మండల సీనియర్ నాయకులు టీ అరవింద్ గౌడ్ ఊర్కొండ పేట్ లో కాంగ్రెస్ నాయకులు లేరా చైర్మన్ పదవికి



ఊర్కొండ న్యూస్ 26 నిజం చెప్పుదాం నాగర్ కర్నూల్ జిల్లా.ఊరుకొండ మండలం.ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ఛైర్మన్ గా ఊరుకోండపేట గ్రామంలో నీకాసైనా కాంగ్రెస్ నాయకులు లేరా? అంటే ఊరుకోండపేటలో దమ్మున్న కాంగ్రెస్ లీడర్స్ లేరా? ఊరుకొండ పేట ఎంపిటిసి పరిధిలో ఉన్న ( నర్సంపల్లి, గుణగుంటపల్లి, రెడ్యా తండా, ఠాగూర్ తాండ ) గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసే నికాసైన నాయకులు లేరా ఉంటే దేవాలయం యొక్క బ్రహ్మోత్సవాలలో తెరును అవతలి వైపు లాగే ఊరు వాళ్లకు చైర్మన్ పదవులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం?, ఊరుకొండ పేట గ్రామస్తుల మనోభావాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దెబ్బతిస్తున్నారు, కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినప్పుడల్ల స్థానికంగా ఉన్న ఉరుకొండ పేట నాయకులకు కాకుండా వేరే ఊరి వాళ్ళకి ఇచ్చి ఊరుకొండ పేట గ్రామాన్ని చిన్నచూపు చూడడం సరైనది కాదు. రానున్న రోజుల్లో స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తామని తెలియజేస్తున్నాము. ఊరుకొండ పేటకు కాదని వేరే ఊరి వాళ్లకు చైర్మన్ పదవి ఇస్తే ఊరుకొండ పేట గ్రామస్తులను ఘోరంగా అవమానపరిచినట్టే రాబోవు రోజుల్లో ఫలితం అనుభవించక తప్పదు.

# జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు కరపత్రాలు విడుదల



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) జిల్లా కేంద్రంలో ఈనెల 30 న సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరఫున నిర్వహించబోయే సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు కు సంబంధించిన కరపత్రాలను సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్, నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి ఎడ్ల కురుమయ్య ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గణేష్, అసెంబ్లీ నాయకులు సందకృష్ణ , చంద్రశేఖర్ , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసాగర్ అడుగుజాడల్లో నడవాలి..

**- రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కో-ఆర్డినేటర్ టి. పద్మారావు.**



మహేశ్వరం, సెప్టెంబర్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి:యువత అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ కోఆర్డినేటర్ టి పద్మారావు అన్నారు. హైదరాబాద్, సైఫా బాద్ నందు గ ల రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయం లో గురువారం రెండవ వర్ధంతిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యాసాగర్ అంబేద్కర్ ఉద్యమానికి, అంబేద్కర్ యువజన సంఘం కు చేసిన సేవలను ఆయన కొనియాడారు. విద్యాసాగర్ స్ఫూర్తిని, వారి ఆశయాలను కొనసాగించ వలసిన ఆవశ్యకతను ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతైనా ఉందనీ ఆయన తెలిపారు. విద్యా సాగర్ అకాల మరణం అంబేద్కర్ మరియు దళిత ఉద్యమానికి తీరని లోటనీ ఆయన అన్నారు. ఆ లోటు ను భర్తీ చేయటం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అంబేద్కర్ యువజన సంఘం, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం బలోపేతం చేయటం లో విద్యాసాగర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. అంబేద్కర్ బాటలో విద్యా సాగర్ చూపిన మార్గాన్ని కొనసాగించాలని కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు. ఈ కార్యక్రమం లో, ఆర్. పి. ఐ. మరియు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఏ వై ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కాడారం వినయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ లు, దాసరి ప్రభు, అప్పల రాజు, కోశాధికారి బాపన పల్లి ప్రమోద్ కుమార్, చింతల బస్తీ స్థానిక పంచాయతీ కమిటీ నాయకులు, జి. వినయ్ కుమార్, ఎస్. అజయ్ కృష్ణ, జె.శ్రీనివాస్, కె. లక్ష్మి నారాయణ, ఎస్.విజయ్ కృష్ణ , కె.శశిధర్, హుమయున్ నగర్ నాయకులు, సురేష్, సెక్యూరిటీ ప్రింటింగ్ ప్రెస్ నాయకులు, యాదయ్య, పంజా గుట్ట అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు, పుణ్య భాను ప్రకాష్, బి. ఎస్. పి. నాయకుడు, ఎస్. ఎల్లన్న., ఆర్.పి. ఐ. నాయకులు పి. వి.రత్నం,ఆర్. ఆంజనేయులు, మరియు కీ శే. విద్యాసాగర్ తల్లి భారతి, కుమారుడు వజ్ర కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని కె. విద్యాసాగర్ కు ఘన నివాళులు అర్పించారు.

# చాకలి ఐలమ్మ అడుగుజాడలో నడవాలి...

**- మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేర బాలకిషన్ (బాలన్న).**



మహేశ్వరం, సెప్టెంబర్ 26 నిజం న్యూస్ ప్రతినిధి:చాకలి ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరా బాలకిషన్ బాలన్న అన్నారు. గురువారం తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకని మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ పట్టణంలోని చావిడి వద్ద సరూర్ నగర్ రజక సంఘం అధ్యక్షులు రేవల్లే దత్తాత్రేయ ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకల్లో భాగంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆయన ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో యువత ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకొని సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలకాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ యాదవ్, తెలంగాణ విద్యావంతుల వేదిక గ్రేట్ హైదరాబాద్ కార్యదర్శి పగడాల రమణ రజక సంఘం నాయకులు అంజయ్య ధనరాజ్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యల పరిష్కారం కోసం చలో హైదరాబాద్ విజయవంతం చేయండి

**- టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య**



వెల్గటూర్ సెప్టెంబర్ 26(నిజం చెపుతాం )గురుకుల పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, గురుకులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 28న హైదరాబాదులో చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి తులసి ఆగమయ్య పిలుపునిచ్చారు గురువారం మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం తెలిపి అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేక మరియు అశాస్త్రీయమైన కాల నిర్ణయ పట్టిక మార్పు ట్యూటర్స్ లో నియామకం కేర్ టేకర్ల నియామకం ఆరోగ్య కార్డులు 010 హెడ్ ద్వారా వేతనాలు తదితర సమస్యల తో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న చలో హైదరాబాద్ మహాధర్నాను నిర్వహిస్తున్నట్లు ఈ ధర్నాకు మీరందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరిత లెక్చరర్లు, పిజిటీలు, టీజీటీలు, రహీం, చంద్రమౌళి, రవీందర్, లక్ష్మి, రఘుపతి, రమ్య, దివ్య, నరసింహారెడ్డి, అశోకె, ప్రతాప్, పా ల్గొన్నారు

# ఈనెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

**- రాజీమార్గమే రాజమార్గం.**

**- జిల్లా న్యాయమూర్తి మహమ్మద్ రఫీ.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26(నిజం న్యూస్)జాతీయ లోక్ అదాలత్ ను స ద్వి ని యో గం చేసుకోవాలనిజిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. జిల్లా కోర్టు సముదాయంలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని న్యాయమూర్తి పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా , పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఆదేశించారు, రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని 6490 టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో పెండింగ్ కేసులు క్లియర్ చేయాలన్నారు. అన్ని కేసులను సెప్టెంబర్ 28 లోపు టార్గెట్ గ పూర్తి చెయ్యాలని ఆదేశించారు. ప్రతి ఎఫ్ఐఆర్ ఇంపార్టెంట్ అని జడ్జి తెలిపారు. ఆన్ క్లైమేడ్ ప్రాపర్టీస్ గురించి ఆరా తీశారు.ఈ సమావేశంలో న్యాయమూర్తులు జి శ్రీనివాస్, మహమ్మద్ ఉమర్, సయ్యద్ జాకియా సుల్తానా, డి ఎస్ పి లింగయ్య, ఆర్. డి. ఓ. మధు మోహన్,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్, బాలప్ప, డిఫెన్స్ కౌన్సెల్స్ నాగేశ్వరి, మరియు పోలీస్ అధికారులు కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# తుక్కుగూడ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా బరిగల హేమలత రాజు గౌడ్ పదవి బాధ్యతల స్వీకరణ.





మహేశ్వరం, సెప్టెంబర్ 26 నిజం, న్యూస్ ప్రతినిధి: తుక్కుగూడ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా బరిగల హేమలత రాజు గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరించారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఆర్డిఓ అనంతరెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజల భాగస్వాముల తోని మున్సిపాలిటీ నీ మరింత అభివృద్ధి పరుస్తానని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆమె తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం బిజెపి శ్రేణులు భారీ ఊరేగింపు నిర్వహించి చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ గురువారెడ్డి పటిష్ట బందోబస్తు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకట్రాం, వైస్ చైర్మన్ భవాని వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ మధు మోహన్, కౌన్సిలర్లు బోద యాదగిరి రెడ్డి, రెడ్డిగల్ల సుమన్, సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్, బూడిద తేజస్విని శ్రీకాంత్ గౌడ్, బాకీ విలాస్, జపాల భావన సుధాకర్, కొప్పుల పద్మ శివయ్య, మేనేజర్ పర్వతాలు, ఏఈ భార్గవ్ రెడ్డి, డిపిఓ వెంకట రమణ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యాసాగర్ సేవలు చిరస్మరణీయం



చేవెళ్ల, సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కాడారం విద్యాసాగర్ సేవలు చిరస్మరణీయమని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్ అన్నారు. విద్యాసాగర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. కారంచేడు, చుండూరు ఉద్యమాలలో విద్యాసాగర్ చాలా చురుగ్గా పాల్గొని, యువతకు మార్గదర్శకమయ్యారన్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, సమ సమాజం కోసం ఆయన మహోత్తర పోరాటం చేశారన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి ఎంతగానో చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బుడ్డనోళ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, షాబాద్ మండల అధ్యక్షులు సిరిసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన గళం.. అదనపు బస్సులు నడపాలని విద్యార్థుల రాస్తారోకో

**- మహాలక్ష్మీ పథకం వచ్చాక బస్సుల సంఖ్యను తగ్గించారు**
**- ఆర్టీసీ అధికారులపై ఏబీవీపీ నాయకుల ఆగ్రహం**
**- మండల కేంద్రంలోని బస్టాండ్ ముందు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా**

చేవెళ్ల, సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) : సమయానుకూలంగా మరిన్ని బస్సులు నడపాలని విద్యార్థులు జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేసిన సంఘటన చేవెళ్ల మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని శ్రీచైతన్య, వివేకానంద, తదితర కళాశాలలో చదువుకునే విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు. వందలాది మంది విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రాస్తారోకోకు ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తీసుకువచ్చి బస్సుల సంఖ్యను తగ్గించిందని విమర్శించారు. సమయానుకూలంగా బస్సులు నడపకపోవడంతో విద్యార్థులు సకాలంలో పాఠశాలలు, కళాశాలలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండల కేంద్రమైన చేవెళ్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారని, ఉచిత ప్రయాణ సౌకర్యంతో బస్సుల్లో అధికమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండడంతో నిత్యం కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సీట్లు దొరకక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పలు గ్రామాల్లో విద్యార్థులకు బస్సులు సరిపోక స్కూలకు, కళాశాలలకు సరైన సమయానికి చేరుకోలేకపోతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు డిపో అధికారుల దృష్టికి తీసుకుపోయినా, వారు పట్టించుకోకపోవడంతోనే ధర్నాకు దిగినట్లు తెలిపారు. మూడు, నాలుగు గంటల సమయంలో విద్యా సంస్థలు ముగిస్తే విద్యార్థులు సాయంత్రం ఏడు గంటల వరకు బస్టాండ్ లో వేచి ఉండాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం అదనపు బస్సులు వేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పోలీసులు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి కుర్వ మహిపాల్, ఏబీవీపీ నాయకులు హరికృష్ణ, శివ, కిషోర్, విజయ్, ప్రశాంత్, అనిల్, నితీష్ , విష్ణు, హరికిష్ణ, ప్రణయ్, హరీష్, శివకుమార్, ఆకాశ్, శివరాజేష్, శంకర్ , ప్రవళిక, నవ్య, లక్ష్మి ,అశ్విని, అఖిల, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు





## తాగుబోతుల అడ్డగా మారిన గుడిమల్కాపూర్ పూల మార్కెట్...

**- పట్టపగలే మందుబాబుల ఆగడాలు...**



గండిపేట్, సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం): గుడిమల్కాపూర్ మార్కెట్ తాగుబోతులకు అడ్డగా మారింది. తాగుబోతుల అడ్డాతో పూల మార్కెట్ లో వ్యాపారులతో పాటు పూలు కొనేందుకు వచ్చిన మహిళలు కూడా సంబంధిత మార్కెటింగ్ శాఖ అధికారులపై, ఇటు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే గత కొన్ని రోజులుగా మార్కెట్ లోని ఆలయం వద్ద కొందరు మందుబాబులు మందు సేవిస్తున్నారని మహిళలు ఆరోపిస్తున్నారు. మందుబాబుల ఆగడాలు కూడా రోజురోజుకు ఎక్కువగా కావడంతో తగాదాలకు దారితీస్తుందని వ్యాపారులతోపాటు అక్కడికి వచ్చిన జనాలు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా గతంలో కూడా గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్లో కూడా నిత్యం తాగుబోతుల ఆగడాలు ఎక్కువగా అవడంతో స్థానిక పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు స్థానికులు పేర్కొన్నారు. మందుబాబులు ఆలయం వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బహిరంగంగా మద్యం సేవిస్తున్నారని స్థానికులు వాపోయారు. ఇక రాత్రి అయిందంటే చాలు మార్కెట్లోని ఎక్కడ చూసినా మందుబాబులే కనిపిస్తారని రైతులు, పూల వ్యాపారులు ఆరోపిస్తున్నారు. సాయంత్రమైందంటే మార్కెట్ కు మహిళలు వచ్చి పూలు కొనాలంటే తీవ్రభయంతో గురవుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటు మార్కెటింగ్ శాఖ అధికారులతో పాటు ఇటు పోలీసులు కూడా పోలీస్ పెట్రోలింగ్ పెంచి మందుబాబుల మార్కెట్లోని బహిరంగంగా మందును సేవిస్తున్న మందు బాబుల పై చర్యల తీసుకోవాల్సిన అవసరం ఉందని మహిళలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



చేవెళ్ల, సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) : తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను చేవెళ్ల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో గల ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐలమ్మ ఆశయాల సాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రజకులు పాల్గొన్నారు. మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. గురువారం ఐలమ్మ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో గల ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా ఉద్యమించిన గొప్ప యోధురాలని, నిజాం నిరంకుశ పాలనకు రజాకార్లకు వ్యతిరేకంగా పటేల్ పట్వారిలా, దేశుముకుల దురాగతాలకు పిడికిలి బిగించి రోకలి బండతో ఉద్యమాన్ని ప్రారంభించిందన్నారు. చాకలి ఐలమ్మ గొప్ప కమ్యూనిస్టుగా ఎర్రజెండా చేతబట్టి గ్రామాల్లోని దొరలను తరిమి కొట్టి పేదలకు భూములు పంచిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని, పేదలకు 10 లక్షల ఎకరాల భూములను పంచిన చరిత్ర ఎర్రజెండా పట్టిన కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ శంకర్ పల్లి మున్సిపల్ యూనియన్ ఉపాధ్యక్షులు సత్యం, సీఐటీయూ నాయకులు కృష్ణ, శరణప్ప, అంజయ్య, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



ఇల్లందు సెప్టెంబర్ 26 (నిజం న్యూస్) చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర రావు
భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ డి ఈ మురళి గ సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ అసిస్టెంట్లు బిల్ కలెక్టర్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం కలెక్టరేట్లో డి ఎం హెచ్ ఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్



సత్తుపల్లి సెప్టెంబర్ 26 (నిజం చెప్తా న్యూస్) ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా మెడికల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావుని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం అదేవిధంగా 15 నిమిషాల పాటు కొన్ని కొన్ని సమస్యలతో మాట్లాడటం జరిగినది యొక్క ముఖ్య అంశం మండలాలలో పిహెచ్సి లలో రోగులు పట్ల వైద్యులు ఎలా ఉండాలి వైద్యుల పట్ల రోగులు ఎలా ఉండాలి అనే దానిపై ఆశ వర్కర్లపై అవగాహనలు కల్పించుటకై అనుమతి ఇప్పించగలరని కోరగా ఆ మాట వినగానే వెంటనే స్పందించి అవకాశం ఇచ్చినటువంటి డాక్టర్ సుబ్బారావు గారికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం తరపున కృతజ్ఞతలు తెలియజేసినారు అదేవిధంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బోధపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అండ్ ఇంచార్జ్ తేలూరి చిన్న యేసు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా కోఆప్షన్ సభ్యులు ఆదూరి కృష్ణవేణి తల్లాడ మండల అధ్యక్షులు శ్రీమతి గంజాయి కుమారి

## యువత సన్మార్గంలో నడవాలి...

**- ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్**




భద్రాచలం సెప్టెంబర్ 26 ( నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడవడం ద్వారా భవిష్యత్తు బంగారు మయంగా మారుతుందని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారుగురువారం అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్ నిర్మూలన మరియు ట్రాఫిక్ రూల్స్ పై సెమినార్ నిర్వహించారు ఈ సెమినార్కు భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ వాడకూడదని అదేవిధంగా డ్రగ్స్ సప్లై చేయకూడదని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన శిక్షలు పడతాయని, చదువుకునే జీవితాలు నాశనమైపోతాయని, సమాజానికి తల్లిదండ్రులకు దూరమై జైల్లోనే గడపాల్సి ఉంటుంది అన్నారు. మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు సమాజానికి ఒక మంచి ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా విద్యార్థులు యువత ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ఎన్నో మేలులు జరుగుతాయని, హెల్మెట్ ధరించాలని అదేవిధంగా డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ ఉండాలని వీటి వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల తమ యొక్కప్రాణాలనుపోగొట్టుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు వారి యొక్క కాలనీలలో గ్రామాలలో అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏఎస్ఎఫ్ భద్రాచలం పట్టణ మహాసభ జరిగింది ఈ మహాసభకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు విద్యారంగ సమస్యలపై పోరాడాలని ఏఐఎస్ఎఫ్ స్కాలర్షిప్ల మీద విద్యారంగ సమస్యల మీద దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక విద్యార్థి ఉద్యమాలను చేస్తుందన్నారు. ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసింది గాని ఇంతవరకు యువతకు డిగ్రీలు పీజీలు పూర్తి చేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్ కుమార్ కంభం మెట్టు శ్రీనివాస్ కవితకు మహేష్ తదితరులు పాల్గొన్నారు.ఏఐఎస్ఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నికఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుగా ఎస్కే నయంపాసా ప్రధాన కార్యదర్శిగా మోత్కూరు జీవన్, ఉపాధ్యక్షులుగా జీవన్ చందు, జగదీష్ రాజేష్ నితిన్, నందు, శ్యామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఓసి నిర్వాసితుల యొక్క ఆవేదన




ఇల్లందు సెప్టెంబర్ 25 (నిజం న్యూస్)ఇల్లెందు మండల పరిధిలో గల తిలక్ నగర్ పంచాయతీ పరిధి కుమ్మరి బస్తి కి ప్రక్కనే సింగరేణి వారు మెగా ఓసి తీస్తున్నారు గత 100 సంవత్సరాలకు పైగా తాత ముత్తాతల కాలం నుంచి నివసిస్తున్న మమ్మల్ని అక్రమంగా సింగరేణి ఓసీ పేరు మీద మేము నివాసముంటున్నటువంటి ఇళ్ల శిథిలావస్థకు వచ్చినప్పటికీ వాటిని మరమ్మత్తులు చేసుకోవటానికి కూడా సింగరేణి ఒప్పుకోక పోగ ఓసి పేరు మీద ఇష్టానుసారంగా సర్వే నిర్వహించి సింగరేణి యాజమాన్యం బుల్డోజర్లు తీసుకొచ్చి స్థలాన్ని క్లీన్ చేయాలని చెస్తున్నారు దీని ద్వారా మేము భయభ్రాంతులకు గురి అవుతున్నాం.అదే కాకుండా కొన్ని సంవత్సరాలు చరిత్ర ఉన్న ఇల్లులు కూలిపోయి ఎవరికైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత సింగరేణి వారిదే అని తిలక్ నగర్ గ్రామపంచాయతీ వాసులు ఈరోజు జిఎం కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**- రజక సంఘ ఐక్యవేదిక సభ్యులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: సెప్టెంబర్ 26 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మణుగూరు మండలంలోని హనుమాన్ టెంపుల్ దగ్గర ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. భూమికోసం భుక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం కోసం అలుపు ఏరగని కృషి చేసి తన యొక్క సత్తా చాటి చెప్పిన గొప్ప యోధురాలు చాకలి ఐలమ్మ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు అక్కినపల్లి.సత్యనారాయణ పున్న%శీ%.ఉమామహేశ్వర్ రావు అక్కినపల్లి.వెంకటేశ్వర్లు వడ్లానపు.వీరయ్య పగిళ్ల.రమేష్ ఐతరాజు.సాయికుమార్ అక్కినపల్లి.రాజేష్ ఐతంరాజు.రమేష్ , సాయి దుగ్గీ బ్రహ్మ తేజ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి




భద్రాచలం సెప్టెంబర్ 26 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం స్వచ్ఛతా హీ సేవ లో భాగంగా గురువారం ఐటీసీ వావ్ సంస్థ (ఈశ్రీ -ఫౌండేషన్) ఆధ్వర్యంలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిధి గా భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రామకృష్ణ పాల్గొని, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాన్ని పుట్టబోయే పిల్లల్నీఆరోగ్యంగారక్షించుకోవాలన్నా,మనం పీల్చే శ్వాస స్వచ్ఛంగా రావాలన్న, ప్రతి పౌరుడు విధిగా మొక్కలు నాటి వృక్షంగా మారే వరకు బాధ్యత తీసుకోవాలని ఆయన అన్నారు. రాబోయే సమాజాన్ని కాపాడడంలో మనమంతా భాగస్వామ్యం కావాలని, పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్ళు పోసే విధంగా అలవాటు చేయాలని భద్రాచలం పట్టణ ప్రజలకు డా. రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.మనం మన పర్యావరణాన్ని రక్షించుకుంటే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందని, పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు నరికివేయడం మొక్కలు నాటకపోవడం, ప్లాస్టిక్ వాడడం వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య పెరిగి మరణాల సంఖ్య పెరుగుతుందని, మొక్కలు నాటితేనే మన నుంచి రోగాలను దూరం చేసుకువచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటీసీ వావ్ సంస్థ కో-ఆర్డినేటర్ రమ్య, ఫీల్డ్ కోఆర్డినేటర్లు సౌజన్య, రాజేశ్వరి, గ్రామ పంచాయతీ సూపర్వైజర్లు సంధ్య, జగదీష్, నిఖిలేష్, ఎం.మనోహర్, రమేష్ నాగేంద్ర, బీమపాక మనోహర్ సిఆర్పీ లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రామానుజవరం గ్రామం లో హరిజనవాడ ను సందర్శించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు



పినపాక సెప్టెంబర్ 26(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక ఈ రోజు రామాను జవరం గ్రా మ పంచా యితిలో హరిజనవా డ గ్రామంలో ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా ఈ రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామంలో తిరుగుతుండగా ట్యాంకీలో వాటర్ సప్లై లేక నీళ్ల ఇబ్బందులు ఉన్నాయని ప్రజలు తెలియజేసినారు రోడ్డుకు కొన్ని చోట్ల చెత్త చెట్లు ఉన్నాయి వాటిని వెంటనే శుభ్రం చేయాలని తెలియజేస్తున్నాం అంతేకాక కమ్మ కట్ల సాయిబు ఇంటిదగ్గర బోరు ట్యాంకు టాపులు లేక డైరెక్ట్ గా రోడ్డుకు అడ్డంగా పైపు ఏసి నీళ్లు పడుతున్నారు ట్యాంకి క్లీన్ చేసి టాపులు పెట్టి నీళ్లు నడిపించాల్సిందిగా కోరుచున్నాము అంతేకాక పి హెచ్ సి బిల్డింగ్ దగ్గర చెత్త చెట్లు విపరీతంగా ఉన్నాయి వాటిని శుభ్రం చేయవలసిందిగా కోరుచున్నాము ఇది కాక పి హెచ్ సి దగ్గర అక్కడ ఉన్న బోరింగు మోటారు రాక నీళ్లకు చాలా ఇబ్బందిగా ఉన్నామని లైట్లు కూడా రావటం లేదని అక్కడ ప్రజలు తెలియజేసినారు ఇట్టి సమస్యలు వెంటనే పరిష్కరించాలని బి ఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ బోయల రమణయ్య అక్కి నరసింహారావు మండారి సతీష్ బోయల రాజు జక్కుల వీరయ్య రాజబోయన కృష్ణ గుంటక ఎశవ్ కారం వెంకటేశ్వర్లు కొడారి ఏసు కమగట్ల సాయిబు తదితరులు పాల్గొన్నారు